విజయవంతముగా ప్రదర్శింపబడుతోంది.
విజయవాడ అలంకార్ కేంద్రంలో [illegible] 10వ రోజు
భామా విజయం
తారాగణం : N.T.రామారావు, L.విజయలక్ష్మి,
దేవిక,రాజబాబు, రేలంగి, గిరిజ మొ.
—ఆంధ్ర : అశోక్ కుమార్ ఫిలింస్

ఉదయం
విజయవాడ
శుక్రవారం
2-1-1976
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO 321312

సంపుటం : 62
సంచిక : 269
పుటలు : 6
వెల : 25 పైసలు

[illegible]
ఖాళీసీసాలు, ప్లగ్గులు, కార్కులు, Caps
[illegible]
Wholesale Dealers
SHA MISRIMAL HIRACHAND
11-40-63, Pulipativari Street,
VIJAYAWADA—1.
Phone : Office:77962 Res. With Extn

ప్రభుత్వానికి,ప్రజకుమధ్యవారధిగా కాంగ్రెసు : పార్టీ సభ్యులకు ప్రధాని విజ్ఞప్తి

కామగటామారునగర్, జనవరి 1 : కాంగ్రెసుపార్టీని ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక వంతెనవలె తయారు చేయవలసిందనీ, ప్రజలకు సన్నిహితంగా ఉండి, పార్టీ కార్యక్రమాలన్నిటిలోనూ, వారికి సంబంధం కల్పించవలసిందనీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి తమ పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

నేడు ఇక్కడ కాంగ్రెసు పార్టీ 75వ మహాసభ ముగిసే ముందు శ్రీమతి గాంధి చేసిన ప్రసంగంలో ఈ విజ్ఞప్తి ఉంది.

అన్ని స్థాయిలలోనూ కూడా కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయటం అవసరమని శ్రీమతిగాంధి తమ 35 నిమిషాల ప్రసంగంలో నొక్కి చెప్పారు. గత నాలుగు రోజులలో కాంగ్రెసు మహాసభలో ప్రధాన మంత్రి ప్రసంగించడం ఇది నాలుగవసారి.

కాంగ్రెసు ప్రజాఉద్యమంగా తయారు కావాలనీ, [illegible] లక్ష్యాలను ఏర్పరుచుకుండా సంస్థను పటిష్ఠం చేసేందుకు అవసరమైతే తగు చర్యలు తీసుకోవాలనీ ఆమె అన్నారు.

పార్టీని అట్టడుగునుంచి పటిష్ఠం చేయాలని ప్రధానమంత్రి ప్రత్యేకించినొక్కిచెప్పారు. ఇందుకు ఉదాహరణగా జిల్లా కాంగ్రెసుసంఘాలను పేర్కొని వీటిలో కొన్ని అసలు ఎన్నడూ పని చేయలేదన్నారు. ఇలాంటి వాటిని క్రియాశీలకం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు.

పార్టీలో నూతనోత్సాహం వెల్లువకావాలని సభలోని పాల్గొన్న వేలాది పార్టీసభ్యులకు శ్రీమతి గాంధి విజ్ఞప్తిచేశారు.

పార్టీ ఇక్కడ ఆమోదించిన తీర్మానాల సందేశాన్ని దేశంలో అన్ని ప్రాంతాలకువ్యాపింప జేయవలసిందని కాంగ్రెసువాదులను ఆమె కోరారు.

పార్టీని పటిష్ఠం చేయడంలో కొత్తసవాళ్లను ఎదుర్కొనడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని కాంగ్రెసువాదులకు శ్రీమతిగాంధి సూచించారు.

నిర్మొహమాటంగా మాట్లాడటం తమకు అలవాటనీ, అన్నదమ్ముల్లో నిర్మొహమాటంగా మాట్లాడే హక్కు ఒక సోదరికి ఎలా ఉన్నదో తమకూ అలా మాట్లాడే హక్కు ఉన్నదని ప్రధానమంత్రి అన్నారు.

ఎల్లప్పుడూ తమకు అండగా నిలుస్తున్నందుకు ప్రజలకు కృతజ్ఞత తెల్పుతూ "మీరు నాకు బలం ఇస్తున్నారు" అని ఆమె తెలిపారు.

అవినీతి, మతతత్వం వంటి దురాచారాలను నిర్మూలించడానికి కఠినమైన చర్యలు తీసుకొనవలసి ఉంటుందని శ్రీమతిగాంధి సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

దేశ భవిష్యత్తు యువజనులపై ఆధారపడి ఉన్నదని చెబుతూ, ఆ భవిష్యత్తును నిర్మించుకునే కార్యక్రమాన్ని ఇప్పుడే ప్రారంభించవలసిఉందని వారికి ఆమె సందేశం ఇచ్చారు.

విధ్వంసక కార్యకలాపాలకు పాల్పడక దేశ నిర్మాణానికి నూతనభావాలతోనూ కార్యక్రమాలతోనూ ముందుకు రావలసిందని యువజనులకు ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు.

మేధావులపై తమకు ఒక ఫిర్యాదు ఉందని శ్రీమతిగాంధి అన్నారు. ఇతర దేశాలలో రచించబడిన పుస్తకాల ప్రభావం వారి కృషి పైన, భావాలపైన ఉన్నదని, ఈ దేశంలో ఉన్న పరిస్థితులకు పూర్తిగా భిన్నమైన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వాటిని రచించడం జరిగిందనీ ఆమె అన్నారు.

"ఇందులో మన తప్పు కొంత, వారితప్పు కొంత ఉన్నది. విద్యా వ్యవస్థ మార్పు చెందకుండా యథాతథంగా కొనసాగడమే మనతప్పు. అయినప్పటికీ విదేశీ విజ్ఞానాన్ని వీలైనంతబాగా వినియోగించుకుంటూనే మన సమస్యలను గూర్చి ఆలోచించవలసినవిధి మేధావులందరికిలో న్యాయవాదులు, డాక్టర్లు, అధ్యాపకులు తదితరులకు ఉన్నది. ఇతర దేశాల కొలబద్దలను భారతదేశానికి వర్తింపచేయరాదు. మన వనరులను సాధ్యమైనంత బాగా వినియోగించుకునేందుకు కొత్త ఆలోచన అవసరం" అని ఆమె వివరించారు.



తమిళనాడులో...

రైతుల సమస్యలలో కొన్నింటినయినా పరిష్కరించాలని ప్రభుత్వయత్నం: ప్రధాని హామీ

కామగటామారునగర్, జనవరి 1:రైతుల పట్ల, వారి అవసరాల పట్ల కాంగ్రెసు పార్టీ తగినంత శ్రద్ధ తీసుకోవడం లేదని చెప్పడం ప్రజలను పెడత్రోవపట్టించే ప్రచారం కాగలదని ప్రధానమంత్రి శ్రీమతిఇందిరాగాంధి నేడిక్కడ పేర్కొన్నారు.

ఏ. ఐ. సి. సి. రైతు విభాగంలో రైతుల సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగం చేశారు. తద్వారా నూతన సంవత్సరంలో తమ కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు.

వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి చర్యలు గైకొంటూనే, పారిశ్రామిక స్తోమతులను అభివృద్ధి చేయవలసి వున్న అవసరాన్ని రైతులు అవగాహనచేసుకోవాలని ఆమెఅన్నారు.

ఎరువులు, క్రిమి సంహారక ఔషధాలు, ట్రాక్టర్లు, తదితర వ్యవసాయ పారిశ్రామిక వినియోగ వస్తువులను గ్రామీణ ప్రాంతాలలో వాడుతున్నారని ఆమె చెప్పారు.

రైతులు తాము ఎదుర్కొంటున్నసమస్యలన్నింటినీ కాకపోయినా కొన్నింటినయినా అధిగమించడంలో సాయపడడానికి ప్రభుత్వం ప్రయత్నించగలదని, అయితే జటిల సమస్యల అధిగమించడానికి కూడా కృషి చేయవచ్చునని ఆమె అన్నారు.

స్థానికంగా ఉత్పత్తి అవుతున్న ఎరువులు మొదలయినవి రైతుల అవసరాలను తీర్చలేక పోతున్నందువల్ల వాటిని దిగుమతి చేసుకోవలసి వస్తోందని, దానితో వాటి ధరలు ఎక్కువగా వుంటున్నాయని అదేవిధంగా అమెరికా, కెనడా విపణులలో ఆహారధాన్యాల ధరలుకూడా ఎక్కువగా వుంటున్నాయని ఆమె తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాలలో కూడా రైతులు ప్రకృతిమీద, వాతావరణంమీద ఆధారపడివలసివస్తోందన్నారు. మెట్ట వ్యవసాయంలో జరుగుతున్న పరిశోధనల గురించి ఆమె వివరించారు.

గోధుమలను, వరి ధాన్యాన్నే కాకుండా, రాగులు, జొన్నలు, తదితర పోషకాహారధాన్యాల ఉత్పత్తిని కొనసాగించవలసిందిగాను, వాణిజ్య పంటల ఉత్పత్తిని పెంపొందింపవలసిందిగా ఆమె రైతులకు విజ్ఞప్తి చేశారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులను చేబట్టి ఇప్పటికే, పచ్చిరొట్టె, కంపోస్టు ఎరువుల వినియోగానికి స్వస్తి చెప్పవద్దని ఆమె సలహా యిచ్చారు. రసాయనిక ఎరువులను అమితంగా వాడవద్దని ఎక్కువగా వాడితే భూసారం దెబ్బతింటుందని ఆమె చెప్పారు.

వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర వుండవలసిన విషయాన్ని ప్రధాని అంగీకరించారు.

అయితే తాము వినియోగదారులమేనని, తాము కొనే వస్తువులకు ఎక్కువధర చెల్లించవలసి వస్తుందన్న సంగతిని రైతులు తమ పంటలకు ఎక్కువ ధర కోరేటప్పుడు దృష్టిలో పెట్టుకోవాలని ఆమె చెప్పారు. రైతులు మాదిరిగానే కార్మికులు కూడా హెచ్చు వేతనాలు కోరుతున్నారని, దీనితో ధరలుపెరిగిపోతాయని ప్రధాని పేర్కొన్నారు.

పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ టి. ఏ. పై మాట్లాడుతూ,స్థిరమయిన ఆహార విధానం కోసం తగినంతగా అవాంతర నిల్వలు వుండడం అవసరమన్నారు.

యువజననాయకుడు శ్రీ సంజయ్ గాంధిని ఏ. ఐ. సి. సి రైతు విభాగం సభ్యునిగా చేర్చుకొనట్లు ఆ విభాగంతరఫున శ్రీ రణధీర్‌సింగ్ ప్రకటించినప్పుడు సభికులు హర్షధ్వానాలు చేశారు.రైతులకు ప్రధాని నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. రైతులు కూడా ప్రధానికి నూతన సంవత్సర శుభాకాంక్షలను అందజేశారు.

ప్రజల అవసరాలు తీర్చడానికి 20 అంశాల పథకం అమలు ఒక్కటే మార్గం: శుక్లా ఉద్ఘాటన

కామగటమారునగర్, జనవరి 1: ప్రజల ప్రాథమిక అవసరాలయిన ఆహారం,వస్త్రాలు, గృహవసతి, ఆరోగ్య సదుపాయాలు సమకూర్చడానికి ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని త్వరగా అమలుపర్చడం ఒక్కటే మార్గమని సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖా మంత్రి శ్రీ వి.సి. శుక్లా, నేడిక్కడ కాంగ్రెస్ సమావేశంలో చెప్పారు.

ఆర్థిక తీర్మానం ప్రతిపాదిస్తూ, ఈ కార్యక్రమం అమలుకు అవసరమయిన ఉపకరణాలన్నీ యిప్పుడు అందుబాటులో వున్నాయని, ఈ విషయంలో సాకులు చెప్పడానికి అవకాశం లేదని ఆయన అన్నారు. ప్రజలకు మనం జవాబుదార్లమై వున్నామని, వారి ప్రాథమిక అవసరాలు తీర్చవలసివున్నదని ఆయన పేర్కొన్నారు.

ఆర్థిక తీర్మానాన్ని సభ ఆమోదించింది.

ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుకు సంబంధించిన అన్ని స్థాయిలలోను ప్రజలు పాల్గొనాలని, ప్రజలు పాల్గొనకపోతే ప్రజాసంక్షేమానికి సంబంధించిన ఏ కార్యక్రమమూ విజయవంతం కాజాలదని ఆయన స్పష్టం చేశారు.

ప్రజలకు చేసిన వాగ్దానాలు నెరవేర్చడానికి కాంగ్రెస్ కృతనిశ్చయమై వున్నదని పార్టీలో ఈ నాడు కనిపిస్తున్న పూర్తి ఐక్యత బుజువు చేస్తున్నదని శ్రీ శుక్లా పేర్కొన్నారు.

పురోగమించాలన్న ప్రజల దీక్షను, కృతనిశ్చయాన్ని బలహీనపర్చడానికి ప్రయత్నించగలవారి పట్ల అప్రమత్తంగా వుండాలని ఆయన కాంగ్రెస్ వాదులను హెచ్చరించారు.

గుప్తసంపద, గుప్త ఆదాయం స్వచ్ఛంద వెల్లడి పథకం విజయవంతం కావడం గురించి ప్రస్తావిస్తూ, గుప్తధనం బెడద పరిమాణాన్ని యిది బుజువు చేస్తున్నదని ఆయన అన్నారు. 'ప్రజల రక్తం పీల్చిన' బ్లాక్ మార్కెట్‌దారులు, అక్రమ లాభార్జనపరులు యితరులు తిరిగి తలెత్తకుండా చూడడం అవసరమని ఆయన చెప్పారు.

దొంగచాటు రవాణాదార్లు,సంఘవ్యతిరేక, జాతీయ వ్యతిరేక శక్తుల పై అదుపునకు చేయబడిన శాసనాలను వ్యతిరేకించినవారే అత్యవసర పరిస్థితిని విమర్శిస్తున్నారని ఆమె అన్నారు.

ఆర్థిక కార్యక్రమాన్ని అవగాహన చేసుకుని, దాని సందేశాన్ని దేశమంతటా వ్యాపింపజేయవలసిందని ఆయన కాంగ్రెస్‌వాదులను కోరారు.

స్వయం సమృద్ధి అత్యవసరమని, ఆర్థిక స్వాతంత్ర్యానికై సాగే ఉద్యమంలో 'స్వదేశీ' ఉద్యమం అంతర్భాగం కావాలని మంత్రి చెప్పారు.

శ్రీ తులసీదాసప్ప (కర్నాటక) తీర్మానాన్ని బలపరుస్తూ, దేశంలో ఈ నాడు నెలకొన్న వాతావరణం ఆర్థికాభివృద్ధికి అత్యంత అనుకూలమయి ఉందని అన్నారు. వేగతరప్రగతిని సామాన్య ప్రజానీకానికి సాంఘిక, ఆర్థిక న్యాయాన్ని సాధించడానికిసాహసోపేతమయిన చర్యలు తీసుకోవడం అవసరమని ఆయన చెప్పారు.

గ్రామ ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి సర్వతోముఖ కృషి జరగాలని ఆయన కోరారు. గ్రామాలలో ఆధునిక సదుపాయాలను సమకూర్చి, గ్రామ ప్రాంతాలనుంచి నగరాలకు ప్రజల వలసను నిరోధించాలని ఆయన చెప్పారు. జనాభాను అదుపు చెయ్యడానికి, వరకట్నం వంటి సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

శ్రీ యశ్ (పంజాబ్) మాట్లాడుతూ అత్యవసర స్థితి దేశంలో "ఆర్థిక అరాచకాన్ని" అంతం చేసిందని పేర్కొన్నారు.

వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో అగ్రగాములుగావుండే లక్ష్యంతో కృషి

హైదరాబాద్‌లో పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 1 : ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇవాళ సాయంత్రం [illegible] పారిశ్రామిక ప్రదర్శనను ప్రారంభిస్తూ, వ్యవసాయికంగాను, పారిశ్రామికంగాను మనరాష్ట్రం అగ్రగామిగా వుండాలనే లక్ష్యంలో ప్రజలు పని చేయాలని ఉద్బోధించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన వ్యవసాయమంత్రి శ్రీ జవ్వాది చొక్కారావు రాష్ట్రం అన్నిరంగాల్లో పొందిన అభివృద్ధికి ఈ ప్రదర్శనం దర్పణం వంటిదని ముఖ్యమంత్రి చూపుతున్న శ్రద్ధ, ఉత్సాహంతో మన రాష్ట్రం అభివృద్ధి కార్యక్రమాలలోఇంకా ముందుకుపోగలదనేఆకాంక్షను వెల్లడించారు.

మంత్రి శ్రీ చొక్కారావు ప్రదర్శన సంఘం అధ్యక్షులుగా ముఖ్యమంత్రి ప్రభృతులకు స్వాగతమిస్తూ, అందరికీ నూతనవత్సర శుభాకాంక్షలు అందజేశారు. ప్రదర్శన సంఘం నిస్వార్థదృష్టితో పరిశీలిస్తూ, విద్యాసంస్థలు ఇతర సంస్థలు నిర్వహిస్తోందనీ, ఇంకా మరి కొన్ని విద్యా సంస్థలు ప్రారంభించగలదన్నారు. ముప్పదిఆరేళ్ళుగా జరుగు తున్న ఈ ప్రదర్శన ప్రత్యేకతలను చెబుతూ, వ్యవసాయ పారిశ్రామిక రంగాల్లో మనం మంచి అభివృద్ధిని సాధించి, ప్రధాని ఇరవైసూత్రాల ప్రణాళికను అమలుచేసి దారిద్ర్యాన్ని నిరుద్యోగాన్ని పారద్రోలాలన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు జ్యోతిని వెలిగించడం ద్వారా ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తూ, నూతన సంవత్సరం రోజున ఇది తమకెంతో ఆనందదాయకంగా వున్నదన్నారు. ప్రదర్శన సంఘం వారు చేస్తున్న మంచి పనులను ప్రశంసిస్తూ, గత రెండేళ్ళు రాష్ట్ర చరిత్రలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో, ఇతర రంగాల్లో సువర్ణాక్షరాలతో వ్రాయదగినవన్నారు. ప్రభుత్వం అన్నిరంగాలలో సాధించిన అభివృద్ధికి ఇది దిగ్దర్శనమనీ, వ్యవసాయ పారిశ్రామిక రంగాల్లో మనముసాధించిన అభివృద్ధి గర్వకారణమనీ, బలహీనవర్గాల సముద్ధరణను ప్రధాని ఇరవై సూత్రాలను అమలుచేసి దారిద్ర్యాన్ని, నిరుద్యోగాన్ని పోగొట్టాలన్నారు. మనతోసగంవున్నపంజాబ్‌తో మనం పోల్చుకుని వ్యవసాయంలో కూడ మనమే మొదటిస్థానం పొందాలని, 77శాతం వారు భూమిని సాగులోకి తెచ్చారనీ, మన రైతులు వారిని చూసి నేర్చుకోవాలన్నారు. నాగార్జునసాగర్, పోచంపాడు, వంశధార, ఇచ్చంపల్లి ప్రాజెక్టులను పూర్తిచేసుకుని కృష్ణా, గోదావరినదీజలాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరిశ్రమల రంగంలో ఒక్క పట్టంచేరువులోనే ఏభైకోట్ల రూపాయల పెట్టుబడివ్యక్తిస్వామ్య రంగంలోను, రాష్ట్రం అంతటా వందకోట్ల రూపాయలు వచ్చినారు. సింగరేణిబొగ్గుగనులు రాష్ట్రానికి ఒక వరప్రసాదమనీ అసిఫాబాద్ నుంచి కొత్తగూడెంవరకు అద్భుత బ్రహ్మాండమైన పారిశ్రామిక కేంద్రంగా వృద్ధి కాబోతోందన్నారు. బొగ్గుపై సెస్సుతో ఒక కోటి సంపాదించి ఆ ప్రాంతాన్ని బాగు చేస్తామనీ, లక్షలాదిప్రజలకు అక్కడ ఉపాధి లభించగలదన్నారు. కేంద్రం నిర్వహించేబొగ్గుగనుల కన్నా మనగనులు చాలా ఆదర్శంగా లాభసాటిగా వున్నవన్నారు. విద్యుత్‌కొరత వచ్చే ఏడు తీరగలదనీ, విద్యుత్ ఉత్పత్తితోబాటు పరిశ్రమలు పెరగగలవన్నారు. ఈ నెలాఖరుకు దిగువ సీలేరు విద్యుదుత్పత్తియంత్రం పనిచేయగలదన్నారు. మన ప్రణాళిక రెండేళ్ళ క్రింతం 90 కోట్ల రూపాయలు వున్నది. వచ్చే ఏడు 250 కోట్ల రూపాయలు కాబోతోందని మనకు మంచి భవిష్యత్తు వున్నదనీ, ప్రజలపైనా, ప్రజాప్రతినిధులపైనా బాధ్యత అపారంగా వున్నదన్నారు. ముఖ్యమంత్రి అదంరికీ శుభాకాంక్షలు తెలిపారు.

సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. చెన్నారెడ్డి అభినందనలు తెలిపారు.

లాకౌట్‌లను, లేఆఫ్‌లను ప్రభుత్వం సహించదు: జగ్జీవన్‌రావ్ హెచ్చరిక

కామగటామారునగర్, జనవరి 1 : లాకవుట్‌లను, లేఆఫ్‌లను ప్రభుత్వం సహించదని యజమానులకు కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ జగజీవన్‌రావ్ హెచ్చరించారు.

కాంగ్రెస్ మహాసభలో ఆర్థికతీర్మానంపై చర్చలో శ్రీ జగజీవన్‌రావ్ జోక్యం చేసుకుంటూ, వ్యవసాయోత్పత్తికి నేరుగా పారిశ్రామికా అభివృద్ధితో సంబంధం ఉన్నదనీ, అందువల్ల పారిశ్రామికాభివృద్ధి దెబ్బతింటే, వ్యవసాయ రంగంపై దాని ప్రభావం ఉండగలదనీ అన్నారు. ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థ యీ యుద్ధ పరిస్థితిలో మాదిరిగా పటిష్ఠం చేయడానికి చర్యలు తీసుకుంటున్న సమయంలో అలాంటి పరిస్థితిని ప్రభుత్వం ఏర్పడనీయదన్నారు.

అంతరరాష్ట్రీయ నదీ జలాల సమస్యలను శీఘ్రంగా పరిష్కరించుకోవలసిన అవసరాన్ని గురించి భూ సంస్కరణలను సత్వరం అమలు చేయవలసిన అవసరాన్ని గురించినొక్కిచెప్పారు.

ఆహారం విషయంలో భారతదేశం స్వయం పోషకత్వాన్ని సాధించవలసి ఉన్నదంటూ, అన్ని రాష్ట్రాలలోను నీటివనరులను పూర్తిగా వినియోగించుకొని, భూసంస్కరణలను త్వరితగతిని అమలు చేస్తే యీ లక్ష్యాన్ని సాధించడం ఎంతమాత్రం కష్టం కాదన్నారు.

విద్యాసంస్కరణలను గురించి మాట్లాడుతూ, ఈ విషయంలో కొన్ని చర్యలు యిదివరకే తీసుకోబడ్డాయనీ, ధనవంతులు, పేదవారు అనే భేదం లేకుండా పిల్లలందరికీ ఉత్తమ విద్యాభ్యాసానికి అవకాశాలు ఉండాలనీ శ్రీ జగజీవన్‌రావ్ అన్నారు.

పరిశ్రమలపై మాదిరిగా హెచ్చు మొత్తాలను వ్యవసాయరంగంపై ప్రభుత్వం ఖర్చు చేయడం లేదన్న ఫిర్యాదులను ప్రస్తావించి ట్రాక్టర్లవంటి పరికరాలను తయారు చేయడం ద్వారా వ్యవసాయ రంగానికి పారిశ్రామిక రంగం ఎంతో సహాయపడుతున్నదన్న విషయాన్ని విస్మరించరాదన్నారు.

దారిద్ర్యం, అన్యాయం, వివక్షతల నిర్మూలనకు వీలుగా ఇరవై సూత్రాల కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. దేశంలోని విచ్ఛిన్నకర శక్తులను నిరోధించి, ఇతరదేశాల నుంచి వచ్చే ముప్పులను ఎదుర్కొనగల సంస్థ కాంగ్రెస్ పార్టీ ఒకటేననీ, అందువల్ల యీ పార్టీని ప్రజలంతా బలపరచాలనీ అన్నారు.

1313 కోట్ల గుప్త ధనం వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 1 : నేటి సాయంత్రం 6 గంటల వరకు అందిన వర్తమానాన్ని బట్టి దేశవ్యాప్తంగా మొత్తం 1813 కోట్ల రూపాయల మేరకు గుప్త ఆదాయం, గుప్త సంపద వెల్లడి అయినట్లు తెలుస్తున్నది. ఇంకా సమాచారం అందుతూనే ఉంది.

అన్ని ప్రాంతాలకంటె బొంబాయిలో అత్యధిక మొత్తంలో 18 కోట్లకు పైగా, గుప్తధనం ఆదాయం వెల్లడయినాయి. కలకత్తాలో 205 కోట్లు, మదరాసులో 152 కోట్లు, ఢిల్లీలో 147 కోట్ల, అహమ్మదాబాద్‌లో 97 కోట్ల రూపాయలు గుప్త సంపద వెల్లడయింది.

నేటి సాయంత్రం వరకు మహారాష్ట్రలో మొత్తం 420 కోట్ల రూపాయల గుప్త సంపద వెల్లడయింది.

మద్రాసు ఆదాయం శాఖ సర్కిల్ పరిధిలో గుప్త ఆదాయం 48 కోట్ల మేరకు, గుప్త సంపద 106 కోట్ల రూపాయల మేరకు వెల్లడయింది. మొత్తం 12153 మంది తమ తమ గుప్త సంపదను వెల్లడి చేశారు. వీటిలో 60 శాతానికి పైగా చివరి రోజు నిన్న ప్రకటించబడినట్లు ఆదాయం పన్ను కమీషనరు శ్రీ బాదామి తెలిపారు. గుప్తసంపద ప్రకటనలలో 600 రూపాయల నుండి 2 కోట్ల రూపాయల వరకు ఉన్నట్లు ఆయన తెలిపారు. గుప్త ఆదాయం వలన 18.5 కోట్ల రూపాయలు, గుప్త సంపద వలన 1.06 కోట్లు పన్ను రూపంలో వసూలు కాగలదని కూడా ఆయన తెలిపారు.

రాజస్థాన్‌లో నిన్న రాత్రి వరకు మొత్తం 31 కోట్లకు పైగా గుప్తధనం వెల్లడి అయినట్లు ఆదాయం పన్ను కమీషనరు శ్రీ కె. సి. కల్రా తెలిపారు. దీనిలో సగం జైపూరులో ప్రకటితమయినట్లు ఆయన పేర్కొన్నారు.

ఒరిస్సాలో మొత్తం 16 45 కోట్ల రూపాయల గుప్త ఆదాయం ధనం వెల్లడయింది. మొత్తం 3000 మంది తమ గుప్తధనాన్ని వెల్లడించారు.

కాశ్మీరు లోయలో 2 కోట్ల 15 లక్షల రూపాయల వరకు గుప్తధనం వెల్లడయింది.

చాస్‌నాలాగనిప్రమాదం: ఫోర్డ్ సంతాపం

న్యూఢిల్లీ, జనవరి 1 : చాస్‌నాలా గని ప్రమాదం పట్ల తనసానుభూతిని వ్యక్తం చేస్తూ అమెరికా అధ్యక్షుడు ఫోర్డు నేడు రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్‌కు ఒక సందేశం పంపారు.

"బిహార్‌లో జరిగిన గని ప్రమాదంవార్తవిని నేను చాలా విచారించాను. ఈ విషాద సంఘటన సందర్భంగా మీకు, భారత ప్రజలకు, నేను, అమెరికా ప్రజలందరూ మా సానుభూతి తెలియ జేస్తున్నాము. మృతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేయండి."

కోసిగిన్ సంతాపం

చాస్‌నాలా గనిలో సంభవించిన ప్రమాదం పట్ల సోవియెట్ ప్రధాని శ్రీ కోసిగిన్ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

భారత ప్రధానికి ఆయన ఒక సందేశాన్ని పంపుతూ గనిలో చిక్కుకున్న వారిని గురించి తాము ఆదుర్దా చెందుతున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో ఉరుదు అకాడమీ ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 1 : రాష్ట్రంలో ఉరుదు అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 44 మంది సభ్యులతో ఉర్దూ అకాడమీని ఏర్పాటు చేసింది.

విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ఈ విషయం ప్రకటిస్తూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ అకాడమీ కోసం లక్ష రూపాయలు కేటాయించినట్లు తెలిపారు.

న్యాయశాఖా మంత్రి శ్రీ [illegible] ఈ అకాడమీ అధ్యక్షులు [illegible] (ఎం. ఎల్. ఏ.) ఉపాధ్యక్షులు [illegible]

[illegible], జనవరి 1 : [illegible] 1976 [illegible]

బారువా శుభాకాంక్షలు

కామగటామారునగర్, జనవరి 1 : కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా కాంగ్రెస్‌వాదులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేసిన దరిమిలా కాంగ్రెస్ మహాసభల కార్యక్రమాలు నేటి ఉదయం ప్రారంభమయినాయి.

"రానున్న సంవత్సరంలో మనం కష్టించి పని చేయాలని" శ్రీ బారువా మహాసభ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

అరేబియా ఎడారిలో విమానం కూలి 82 మంది దుర్మృతి

బిరూట్, జనవరి 1 : లెబనాన్‌లోని నేషనల్‌ఎయిర్‌లైన్స్ సంస్థ విమానం నేటి ఉదయం కువైట్, సౌదీఅరేబియాల సరిహద్దులో ఎడారిలో కూలిపోగా ప్రయాణికులు 67 మంది, సిబ్బంది 15 మంది మరణించారని విమాన సంస్థ ప్రతినిధి చెప్పారు.

ఒక సౌదీ అరేబియా విమానం ప్రమాద స్థలం పైగా విహరించి విమాన శిథిలాలు కనుగొన్నదని ఆయన తెలిపారు.

ప్రయాణీకులలో ఎక్కువ మంది అరబ్ జాతీయులేవున్నారు. ఈ విమానం బిరూట్ నుంచి దుబాయ్, మస్కట్‌లకు వెడుతున్నది.

న్యూఢిల్లీ, జనవరి 1: మూడవ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం సాయుధ బలాల పింఛను, గ్రాట్యుటీ అంటేస్కేలులో మార్పులను కేంద్రం ప్రకటించింది.

ప్రధానికి దోర్జీ కానుక

కామగటామారునగర్, జనవరి 1 : సిక్కిం ముఖ్యమంత్రి కాజీలెండూప్ దోర్జీ నేటి ఉదయం ఇక్కడ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి, కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీడి.కె. బారువాకు బౌద్ధమత సంప్రదాయాల ప్రకారం ధవళవస్త్రాలను బహూకరించారు.

ఇందిరాగాంధి నాయకత్వంలో సోషలిజం సాధన: కాంగ్రెసు మహాసభలను ముగిస్తూ బారువా ప్రకటన

కామగటామారునగర్, జనవరి 1 : దేశానికి [illegible] స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టిన [illegible] ఇంకా [illegible] కాంగ్రెసు సాధించగలదని వివరించారు.

కామగటామారు నగర్ మహాసభ [illegible] అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా 75వ మహాసభ [illegible] ప్రసంగిస్తున్నారు. ఈ మహాసభకు హాజరయిన నాలుగు వేల మంది ప్రతినిధులు 'ఇందిరాగాంధికి జై' అని నినాదాలు [illegible] నిష్క్రమించారు.

కాంగ్రెసువాదులు [illegible]

సోషలిజం [illegible] గాంధి నాయకత్వంలో [illegible]

[illegible]

విమర్శలు లేకపోవడం విశేషాంశం

కాంగ్రెసుపార్టీ 75వ మహాసభలో [illegible]

అత్యవసర పరిస్థితిని నెలకొల్పడం [illegible] సభ్యులు పూర్తి మద్దతు ప్రకటించారు.

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య కాంగ్రెసుపార్టీ వారధిగా ఉండేటట్లు చూడాలని, పార్టీ విధానాల అమలుకు [illegible] మద్దతు సమీకరించాలని ప్రధానమంత్రి కాంగ్రెసు అధ్యక్షుడు తమ ప్రసంగంలో విజ్ఞప్తి చేశారు.

అన్ని తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి. [illegible]

[illegible]

నేటి నుండి
మద్రాసు.... రాజకుమారిలో

చూడండి!...
ముప్పలనేని శేషగిరిరావు సమర్పించు
రవిశంకర్ ఆర్ట్ పిక్చర్స్
రంగనాయకమ్మ నవల
బలిపీఠం
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత
వై.సునీల్ చౌదరి
స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం
దాసరినారాయణరావు
సౌత్‌డిస్ట్రిబ్యూటర్స్ అనిల్‌ప్రొడక్షన్ ఎంటర్‌ప్రైజెస్ శ్రీఫిలింస్

ఉప్పు కప్పురంబు నొక్క పోలికనుండు
చూడ చూడ రుచుల జాడవేరు
పురుషులందు పుణ్యపురుషులు వేరయా
విశ్వదాభిరామ వినురవేమ!

అలాగే పత్రికలు అన్నీ ఇప్పుడు ఒకేలా కనిపించినా
వాటిలో ఉత్తమాభిరుచిగల మంచిపత్రికలు వేరు

మరి 'స్వాతి' ఏ కోవకు చెందుతుందో
పాఠకులే నిర్ణయించాలి!
తెలుగు పత్రికా ప్రపంచంలో
అగ్రశ్రేణి శీర్షికగా నిలబడగల
'వేమన్న వేదం'
శ్రీ ఆరుద్ర వ్యాఖ్యానంతో
'బాపు' బొమ్మలతో
జనవరి '76 సంచికలో ప్రారంభమైంది
ఈ శుభసందర్భాన
మీకు నా నూతన సంవత్సర శుభాకాంక్షలు!

వేమూరి బలరామ్
ఎడిటర్


స్వాతి సచిత్ర మాసపత్రిక

పేరు మార్పు

[illegible], S/o [illegible] [illegible] సంవత్సరములు, [illegible] [illegible] జిల్లా (ఆంధ్రప్రదేశ్) [illegible] "[illegible]" [illegible] తెలియజేయుచున్నాను.

[illegible]

ప్రకటన

7 వ తరగతి పబ్లిక్ పరీక్ష.

ఇంగ్లీషు నోడల్ పేపరు రు. 3, తెలుగు 2, [illegible] 2, హిందీ 2, [illegible] 2, లెక్కలు కీ 5, [illegible] మోడలు పేపరు 2=50. [illegible], ఉపాధ్యాయులకు 50% కమీషను.

[illegible] బుక్ డిపో, రాజమండ్రి=1.

వేలం ప్రకటన

తైలు డబ్బాలు, ఫెర్రస్, నాన్‌ఫెర్రస్ (స్క్రాపు), పనికిరాని రోలింగ్ స్టాక్స్, అనేక రకముల తుక్కు సామగ్రి ఖాళీపీపాలు వగైరాలను ఇ ఎస్ డి / ఎం ఎస్ డి (డబ్ల్యు) జి. ఐ. సి. తిరువిరువట్టిలో 19-1-76 ఉ 9 గం. కును, ఎం ఎస్ డి/బి ఎస్ డి/సి. పి. మైసూరు పాలెనందు 21-1-76 వ ఉ. 9 గం.కు బి ఎస్ డి / పెరంబూర్ [illegible] 28-1-76 ఉ. 9 గంటలకును [illegible] మజి-కో మద్రాసు-1 (ఫోన్ : 21276 వారు వేలం వేయుదురు.

తోట్లవల్లూరు గ్రామ పంచాయితి

వేలము నోటీసు

Roc. No. 163/75 dt. 29-12-75

కృష్ణాజిల్లా, విజయవాడ తాలూకా తోట్లవల్లూరు గ్రామ పంచాయితీ యేరియాలోని ఆర్.ఎస్ నెం. 323 మరియు [illegible] పాలెం పంచాయితీ యేరియాలోని ఆర్. ఎస్. నెం. 331 లలో కృష్ణానదిలోని యిసుకను ఒకే క్వారీగా 1976వ సం. మునకు అనగా 31=12=1976 వరకు సీనరేజి వసూలు చేసుకొనే హక్కును తోట్లవల్లూరు గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తేది 8=1=1976 గురువారము మధ్యాహ్నము 1 గంటకు తోట్లవల్లూరు గ్రామ పంచాయితీ కార్యాలయము వద్ద బహిరంగముగా వేలము వేయబడును. పాటదారులు రు. 1000 వేలు యిన్నిడియల్ డిపాజిటు చెల్లించి పాటలో పాల్గొనవలయును. పాట షరతులు, ఇతర వివరములు ఆఫీసు పని చేయు వేళలందు తెల్సుకొనవచ్చును.

యస్. హనుమంతరావు,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,

పౌర విమాన శాఖ

హైదరాబాద్, పౌరవిమానాశ్రయం వద్ద నిర్మాణంచిన [illegible] సంవత్సరము [illegible] [illegible] చేయుటకు సీలు వేసిన కవర్లపై "హైదరాబాద్ విమానాశ్రయం [illegible] టెండరు" అని వ్రాసి టెండరు కవర్లు 20.1.1976 తేది మ. 12 గంటలవరకు స్వీకరించెదరు. టెండర్లను శ్రీ [illegible], కంట్రోలర్ ఆఫ్ ఏరోడ్రోమ్స్, మద్రాస్ రీజియన్, మద్రాసు-27 వారికి పంపవలెను. టెండరు విలువలో 25% [illegible] [illegible] [illegible]. టెండరులో [illegible] [illegible] సర్టిఫికేట్లను మరియు [illegible] సర్టిఫికెట్లు కూడా [illegible]. టెండరు ఫారమును [illegible] ఆఫీసర్, హైదరాబాద్ వారి వద్ద లభించును.

davp. 621 (83) 75

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ధర్మాసనం యెదుట

హైదరాబాద్

C M. P No 1032 of 1973
in
C. R. P. No. of 1972
(S.R. No. 80640/72)
against
I. A. No. 138/70

Between :

[illegible]

1. [illegible]
2. [illegible]

[illegible] 30 [illegible]

[illegible]

ఎ. రామారావు,

[illegible] ఏలూరు.

నూతన సంవత్సర తొలి కానుక

[illegible], జనవరి 1 : [illegible] రు 1100కోట్లు [illegible] [illegible] ప్రకటించారు.

"[illegible] 20 సూత్రాల [illegible] ఇది నూతన సంవత్సర తొలి కానుక" అని ఆయన అభివర్ణించారు.

భారత్‌పై దుస్సాహసానికి దిగితే గట్టి దెబ్బ: పాకిస్తాన్‌కు స్వరణ్‌సింగ్ హెచ్చరిక

[illegible], జనవరి 1 : [illegible] [illegible] ఉన్నారు.

[illegible] [illegible] [illegible] అంగీకరించారు.

[illegible] గురించి కూడా డాక్టర్ [illegible] వివరించారు.

"[illegible] ఒప్పందం [illegible] [illegible] జవహర్‌లాల్ నెహ్రూ [illegible] విధానాన్ని కొన్ని [illegible] [illegible] అని జవరియా చెప్పారు.

ఈ [illegible] రాజ్యసభ సభ్యుడు శ్రీ వి. పి. దత్ ఇలా అన్నారు.

"[illegible] ఉత్తమ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని విదేశాంగ విధానం రూపొందించబడింది. ఈ విధానం అనేక పరీక్షల్లో నెగ్గింది. నెహ్రూ రూపొందించి నిబంధ విధానం ప్రపంచంలో విస్తృతపరిధిలో [illegible] చైనాకూడా నిబంధ విధానం గురించి మాట్లాడుతున్నది. తన దేశం కూడా నిబంధ దేశమని అమెరికన్లు కొందరు అంటున్నారు.

భారత్‌ను బలహీనపరచాలని కొన్ని విదేశాలు ప్రయత్నిస్తున్నాయి. నిబంధ విధానాన్ని అనుసరించడంలో కాంగ్రెసువాదులు ప్రధానమంత్రికి పూర్తి మద్దతు యివ్వాలి.'

పాక్‌కు హెచ్చరిక

స్వరణ్‌సింగ్ తన ప్రసంగంలో ఇలా చెప్పారు.

"సిమ్లా ఒప్పందాన్ని పాటించడం పాకిస్తాన్‌కే ప్రయోజనకరం. అలాకాక భారత్‌లోని అంతర్గత సమస్యలను అవకాశంగా తీసుకుందామని పాక్ నాయకులు భావిస్తే అది కేవలం భ్రమ కాగలదు. పాకిస్తాన్‌లో [illegible] కూడా [illegible]. [illegible]

[illegible] భారత్ [illegible] [illegible] కూడా [illegible].

మన దేశానికి [illegible] [illegible] ఉంది. భారత్, [illegible] దేశాలకు 1700 మైళ్ల పొడవు [illegible] ఉన్నది.

పాకిస్తాన్ గనుక భారత్‌పై మరోసారి దుస్సాహసానికి దిగితే గత యుద్ధాలలోని ఫలితాలను మళ్లీ అనుభవించవలసి వుంటుంది అని హెచ్చరిస్తున్నాను."

క్రమశిక్షణతో కృషి: ప్రజలకు రాష్ట్రపతి సందేశం

[illegible], జనవరి 1: [illegible] [illegible] సందేశంలో ప్రజలను కోరారు.

దేశం పురోగమించడానికి, [illegible] [illegible] ఆయన అన్నారు.

[illegible] [illegible] వారితో ఎయిర్‌చీఫ్‌మార్షల్ ఒ. పి. మెహ్రా, [illegible] మంత్రి శ్రీ [illegible] [illegible] ఉన్నారు.

బలూచిస్తాన్ రాష్ట్ర ప్రభుత్వం రద్దు: పాక్ ప్రభుత్వ చర్య

కరాచీ, జనవరి 1 : బలూచిస్తాన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని పాకిస్తాన్ ఫెడరల్ ప్రభుత్వం నిన్న రద్దు చేసింది. రాష్ట్ర శాసనసభను తాత్కాలికంగా సస్పెండ్ చేసింది.

పాకిస్తాన్ ప్రధానమంత్రి శ్రీ జుల్ఫికర్ అలీభుట్టో నిన్న బలూచి రాజధాని క్వెట్టాలో ఈ విషయాన్ని ప్రకటించారు. బలూచిస్తాన్ ఆర్థిక, సాంఘిక అభివృద్ధిని ఆశించిన [illegible] లభించిన దృష్టితో బలూచి అధికారులు సంతృప్తికరంగా వ్యవహరించారని, అయితే పరిపాలనా విభాగం కృషి తనకు పూర్తిగా సంతృప్తిని కల్గించలేదని ఫెడరల్ ప్రభుత్వం పేర్కొన్నట్లు ఒక పత్రికా ప్రకటనలో తెలియ జేశారు. ఇప్పుడు సంహాదార్లసాయంతో రాష్ట్ర గవర్నర్ బలూచిస్తాన్ పరిపాలను నిర్వహిస్తారు.

పాక్ నౌకా. విమాన దళాధిపతుల హోదా పెంపు

పాకిస్తాన్ నౌకా దళాధిపతి వైస్ అడ్మిరల్ మహ్మద్ షరీఫ్‌ను అడ్మిరల్‌గా విమాన దళాధిపతి ఎయిర్‌మార్షల్ జుల్ఫికర్ అలీఖానును ఎయిర్‌చీఫ్‌మార్షల్‌గాను చేసినట్లు రేడియో పాకిస్తాను నేటి ఉదయం తెలియ జేసింది.

బెల్గాంజిల్లా గ్రామంలో ఆరుగురి సజీవదహనం

బెంగుళూరు, జనవరి 1: బెల్గాంజిల్లా జర్కిహాలి గ్రామంలో ఏడుగుడిసెలు అగ్నికి ఆహుతి కాగా ఇద్దరు స్త్రీలు, నలుగురు బాలలు సజీవంగా దహనమయారు.

రు. 34,500 విలువగల ఆస్తి బూడిద పాలయింది.

బిజాపూర్, జనవరి 1: లైసెన్సు లేకుండా వ్యవహరిస్తున్న ఒక గృహంలో 2 కిలోల బంగారం, బంగారం నగలు కేంద్ర ఎక్సైజు శాఖ వారు పట్టుకున్నారు. వీని విలువ లక్ష రూపాయలుగా అంచనావేశారు

శ్రీమతి గాంధికి అంతర్జాతీయ అవగాహన అవార్డు

న్యూఢిల్లీ, జనవరి 1 : అంతర్జాతీయ అవగాహనను ప్రోత్సహించే భారతీయ సంస్థ "1975 సంవత్సరం అంతర్జాతీయ అవగాహనపురణ" (హీరో ఆఫ్ ఇంటర్నేషనల్ అండర్ స్టాండింగ్) అవార్డును ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి ఇవ్వాలని నిర్ణయించుకున్నది.

ఈ సంస్థ అవార్డుల నిర్ణయ సంఘానికి శ్రీ కన్వర్‌జిత్‌సింగ్ అధ్యక్షులు. అంతర్జాతీయ అవగాహనను పెంపొందింప జేయుడానికి శ్రీమతి గాంధి నిరంతరాయంగా, నిర్విరామంగా కృషి చేస్తున్నారనీ, మానవజాతి క్షేమం కోసం ప్రపంచ శాంతిని పటిష్టం చేయుడానికి ఒక దశాబ్దంగా ప్రయత్నిస్తున్నారనీ, అందువల్ల ఈ అవార్డు పొందడానికి ఆమె ఎంతైనా తగిన వ్యక్తి అనీ సంఘం అభిప్రాయ పడింది.

శ్రీమతిగాంధి సకాలంలో సాహసోపేతమైన చర్యలు తీసుకుని భారత ఉపఖండంలో శాంతిని పటిష్టం చేసి, పరిరక్షించారని అవార్డు నిర్ణయ సంఘం తెలిపింది.

రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ బి. మురహరి ఈ సంస్థకు ప్రధాన పోషకుడు. శ్రీ గురుచరణ్‌సింగ్ సేధి ప్రెసిడెంట్‌గాను, శ్రీమతి తారకేశ్వరీసిన్హా ఛైర్మనుగాను వ్యవహరిస్తున్నారు.

ఒకసీల్డు, అభినందన గ్రంథం, ప్రశంసాపత్రం రూపంలో ఇచ్చే అవార్డును శ్రీమతి గాంధికి ఢిల్లీలో సమర్పిస్తారు. ఎప్పుడు సమర్పించేది తరువాత ప్రకటిస్తారు.

1973 సంవత్సరానికిగాను ఇలాంటి అవార్డును అప్పట్లో పశ్చిమ జర్మనీ ప్రధానిగాఉన్న శ్రీ విల్లీబ్రాంట్‌కు, 1974 సంవత్సరానికిగాను అమెరికా విదేశాంగ మంత్రి డా. హెన్రీ కిసింజర్‌కు లభించాయి.

దేశంలో రోజుకు 24 కోట్ల యూనిట్‌ల విద్యుత్ ఉత్పత్తి

న్యూఢిల్లీ, జనవరి 1 : దేశంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి డిసెంబర్ 12నాటికి 24.07 కోట్ల యూనిట్‌ల దినసరి ఉత్పత్తి స్థాయికి చేరుకున్నది. కాగా దినసరి అవసరం 24.10 కోట్ల యూనిట్‌లకన్నా కొద్దిగా ఎక్కువ ఉంటుందని అంచనా వేయబడింది. ప్రస్తుత ఉత్పత్తి స్థాయిని నికకడగా కొనసాగించడం జరుగుతున్నదని అధికారిక ప్రకటన పేర్కొంటున్నది.

కాగా డిసెంబర్‌లో 86 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. మొత్తం 12 మాసాలలో ఉత్పత్తి అయిన బొగ్గు దీనితో 9 కోట్ల 53 లక్షల టన్నులు అయింది. ఇది అంతకు ముందు సంవత్సరం జరిగిన ఉత్పత్తి కన్నా కోటి 20లక్షల టన్నులు ఎక్కువ.

వినియోగదారుల అవసరాలను పూర్తిగా తీర్చడం జరిగింది. ఉత్పత్తిదారులవద్ద, వినియోగదారులవద్ద చెప్పుకోదగ్గంతగా బొగ్గు నిల్వ వున్నది. గని కార్మికుల వేతనాలకు సంబంధించి కుదుర్చుకున్న ఒప్పందం వల్ల ప్రతి కార్మికుని నెలసరి ఆర్జన వంద రూపాయలు పెరిగింది. దీని పర్యవసానంగా పారిశ్రామిక శాంతి ఏర్పడి నిల్వవారీ ఉత్పత్తి కూడా పెరిగింది.

ప్రధానమైన బొగ్గు ఉత్పత్తి సంస్థలన్నిటిని ఒకచోట చేరుస్తూ కోల్ ఇండియా లిమిటెడ్ సంస్థకు నెలకొల్పడం గత సంవత్సరం జరిగిన ప్రధాన మయిన సంఘటనల్లో ఒకటి.

బోనస్ ఆర్డినెన్స్ వల్ల సంస్థలో ఒప్పందం రద్దు కాదు: ట్రిబ్యూనల్ తీర్పు

మద్రాసు, జనవరి 1 : 1975 జూన్ 30వ తేదీ అంతమయ్యే 18 నెలల కాలానికి చెల్లించవలసిన బోనసు గురించి మధురై కోట్స్ సంస్థ యాజమాన్యానికి ఉద్యోగులకు మధ్య కుదిరిన ఒప్పందం చెల్లుతుందనీ, బోనస్ ఆర్డినెన్సు వలన అది రద్దు కాదనీ, ప్రత్యేక పారిశ్రామిక ట్రిబ్యూనల్ తీర్పు యిచ్చింది.

యాజమాన్యానికీ, ఉద్యోగులకు మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం 18 నెలల కాలానికి (1974 జనవరి 1 నుండి 1975 జూన్ 30 వరకు) మొత్తం 155 లక్షల రూపాయలు బోనస్‌గా చెల్లించవలసి ఉంది. దీనిలో 1975 మే నెలలో 65 లక్షల రూపాయలు చెల్లించారు. మిగిలిన మొత్తం దీపావళిలోగా చెల్లించటానికి అంగీకారం కుదిరింది. ఈలోగా సెప్టెంబరు 25న బోనస్ ఆర్డినెన్సు జారీ అయింది.

అప్పుడు యాజమాన్య వర్గంవారు బోనసు ఆర్డినెన్సు దృష్ట్యా ఒప్పందం చెల్లదని, ఉద్యోగులకు యివ్వవలె నెక్కువ [illegible] [illegible] ఉద్యోగులతో [illegible] జరుపటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపింది.

ఈ వివాదాన్ని ఉద్యోగుల సంఘం సవాలు చేసి పారిశ్రామిక వివాదంగా ప్రకటించింది.

ట్రిబ్యూనల్‌వారు ఈ వివాదాన్ని విచారించి నిన్న తీర్పు ఇస్తూ మిగిలిన మొత్తం వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు.

ఆదాయంపన్ను సిబ్బందికి ప్రత్యేక వేతనంగా ఒక నెల బేసిక్ జీతం: స్వచ్ఛంద ప్రకటన పథకం జయప్రదమైన ఫలితం

న్యూఢిల్లీ, జనవరి 1: గుప్త ఆదాయం సంపద స్వచ్ఛంద ప్రకటన పథకాన్ని జయప్రదం చేయుడంలో ఎంతగానో తోడ్పడినందుకు ఆదాయపుపన్ను శాఖ అధికారులకు, సిబ్బందికి ఒక నెల బేసిక్ వేతనాన్ని ప్రత్యేక వేతనంగా ఇవ్వదలచినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు ప్రకటించారు.

ఆదాయపుపన్ను శాఖ సిబ్బందికి గృహ నిర్మాణం నిమిత్తం ఈ ఏడు రు. 2 కోట్లు, ఆ తర్వాత ప్రతి రెండేళ్లకు [illegible] రు. 5 కోట్లు [illegible] [illegible] కూడా ఆయన ప్రకటించారు.

[illegible] [illegible] 1200 కోట్లు [illegible]. అయితే ఇంకా [illegible] [illegible] ఉంది.

[illegible] 1500 కోట్లు [illegible] అంచనా.

[illegible] శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

గుప్త ధనాన్ని వెల్లడించిన వారికి ఆయన కృతజ్ఞత తెలిపారు. ప్రకటించబడిన ధనాన్ని ఉత్పాదక సాధనాలలోను, సాంఘిక ప్రయోజనాలకు వినియోగించి, సాంఘిక ఆర్థిక లక్ష్యాల సాధనలో ప్రభుత్వానికి తోడ్పడగలరని ఆశిస్తున్నామన్నారు.

గుప్తధన ప్రకటన పథకాన్ని జయప్రదం చేయుడంలో తోడ్పడినందుకు ఆదాయపు పన్ను శాఖలోని అధికారులు, ఉద్యోగులు అందరికీ ఒక నెల బేసిక్ వేతనాన్ని ప్రత్యేక వేతనంగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.

వివిధ ప్రాంతాల్లో గుప్తధనం వెల్లడి

బొంబాయి, జనవరి 1 : గుప్తధనం, ఆదాయం స్వచ్ఛంద ప్రకటన పథకం క్రింద బొంబాయిలో నిన్నరాత్రి 11 గంటల వరకు రు 106 కోట్లు మొత్తం వెల్లడయింది. [illegible] ప్రకటించబడిన మొత్తం రు 202 కోట్లు అయింది. అర్ధరాత్రిలోపల [illegible] రు 30 కోట్లు [illegible] అంచనా.

[illegible] 20 మంది [illegible] 200 మంది [illegible] 72 [illegible].

తమిళనాడులో రు. 112 కోట్లు

తమిళనాడులో నిన్న అర్ధరాత్రి వరకు మొత్తం రు 112 కోట్లు గుప్త ఆదాయం, సంపద వెల్లడి అయినట్లు రాష్ట్ర ఆదాయపన్ను శాఖ అధికారులు చెప్పారు. [illegible] మందికి పైగా గుప్త ఆదాయం వెల్లడించారు. నిన్న 2930 మంది రు [illegible] కోట్లు ప్రకటించారు.

మద్రాసు నగరంలో యిదివరకు సినిమా వారుల ఇళ్లపైన, చలనచిత్రంలోని ఇతరుల ఇళ్లపైన దాడులు జరిగాయి. ఇప్పుడు వీరు పరిహారానికి వస్తున్నట్లు ఆదాయం పన్ను శాఖ కమీషనర్ చెప్పారు.

మిరజ్ మండలంలో నిన్నరాత్రి 9 గంటల వరకు రు 19.87 కోట్లు వెల్లడి అయింది. నిన్న ఒకరోజున రు 9 కోట్లు ప్రకటించబడింది.

పూనే డివిజనులో నిన్న రాత్రి 9 గంటల వరకు రు 17 కోట్లు వెల్లడయింది. దీనితో మొత్తం రు 34 కోట్లు అయింది.

జమ్మూ, కాశ్మీర్‌లో నిన్న సాయంకాలం వరకు మొత్తం రు 2.55 కోట్లు ప్రకటించబడింది.

అమృతసర్‌లో సర్కిల్‌లో మొన్నటి వరకు 16 నేల మంది రు 38 కోట్లు ప్రకటించారు.

కర్నాటక సర్కిల్‌లో నిన్న మధ్యాహ్నం నాలుగు గంటల వరకు రు 24 కోట్లు ప్రకటించబడింది.

కేరళలో నిన్నరాత్రి 7 గంటల వరకు మొత్తం రు 20.16 కోట్లు వెల్లడయింది.

విజయవాడ హిందీ ప్రేమీమండలి

విజయవాడ, జనవరి 1 : [illegible] [illegible] ప్రేమీ మండలి [illegible] శ్రీ [illegible] అధ్యక్షులుగా ఎన్నికైనారు. [illegible] [illegible] [illegible] ఎన్నికైనారు.

ఈ క్రింది కార్యవర్గం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు : అధ్యక్షులు శ్రీ [illegible], ఉపాధ్యక్షులు శ్రీ [illegible] పిచ్చయ్య, శ్రీ ఎ. లక్ష్మయ్య సెట్టి, కోశాధ్యక్షులు శ్రీ మాణేటి షాహ వారు, ప్రధాన కార్యదర్శి శ్రీ డివి వెంకటనర సింహాచార్యులు, సహాయ కార్యదర్శులు శ్రీ ఒడియ రామకృష్ణ, శ్రీ జి. వి. రంగారావు, శ్రీ వేమూరి రాధాకృష్ణ [illegible] ప్రేమీమండలి [illegible] సత్కరించారు.

రాష్ట్రంలో రు. 45.5 కోట్ల గుప్త ధనం వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 1 : గుప్తధనం వివరాలు స్వచ్ఛందంగా వెల్లడించడానికి, కేంద్రప్రభుత్వం ఇచ్చిన గడువు నిన్న అర్ధరాత్రిలో ముగిసేసరికి, ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 4600 మంది తమ వివరాలు తెలియ జేశారు.

నిన్న అర్ధరాత్రి వరకు ఇక్కడ ఆదాయపు పన్నుశాఖ కమీషనర్ కార్యాలయం కోలాహలంగా వుంది.

రాష్ట్రంలో వెల్లడైన గుప్తధనం మొత్తం 45.5 కోట్ల రూపాయలని, రాబడి పన్నుశాఖ అధికారులు తెలియ జేశారు. 720 మంది తమ సంపద వివరాలు దాఖలుచేశారు.

ఇప్పుడు వివరాలను సమర్పించిన వారిలో లోగడ ఆదాయపుపన్ను ఎన్నడూ కట్టని వారు కూడా వున్నట్లు అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన జిల్లావారి వివరాలు రేపు తెలియగలవని భావించబడు తున్నది.

జిల్లెళ్ళమూడి దోపిడి ఘటనపై పోలీసులకు ఆచూకి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జనవరి 1 : జిల్లెళ్ళమూడి అమ్మవారి ఆశ్రమం వద్ద వాచ్‌మన్‌పై దాడి చేసి గాయపరచిన 16 మందికి సంబంధించిన కొంత ముఖ్యమైన ఆచూకీ పోలీసులకు తెలుస్తున్నది.

దోపిడిదారులు రు 20 వేల మేరకు వెండి బంగారు ఆభరణాలు అపహరించారు.

పోలీసు సూపరింటెండెంటు హుటాహుటిని జిల్లెళ్ళమూడి వెళ్ళి దర్యాప్తు జరిపారు.

ఒంటరిగా దోపిడిదారులతో పోరాడి గాయపడిన కావలదారు క్రమంగా కోలుకుంటున్నాడు.

దాడి వివరాలు

[illegible] 16 మంది [illegible] దాడి గురించి [illegible] వివరించారు [illegible] [illegible] [illegible] 20. [illegible] [illegible].

[illegible], జనవరి 1 : [illegible] 1974 [illegible] జరిగిన [illegible] చేసింది. [illegible] 75వ [illegible] [illegible]. పార్టీ సంఘాల [illegible] ఎన్నికల వరకు [illegible] కూడా మహాసభ ఆమోదించింది.

దియోధర్ క్రికెట్ : పశ్చిమ మండలం ఆలౌట్

మద్రాసు, జనవరి 1 : ఇక్కడ జరుగుతున్న దియోధర్ ట్రోఫీక్రికెట్ ఫైనల్స్‌లో పశ్చిమ మండలం [illegible] [illegible] 40 [illegible] 55.2 ఓవర్లలో 185 పరుగులకు ఆలౌట్ అయింది. 60 ఓవర్ల [illegible] [illegible] [illegible] [illegible].

పశ్చిమ మండలం జట్టు స్కోరు వివరాలు: గవాస్కర్ 51, వెంగ్‌సర్కార్ 58, యజువేంద్రసింగ్ 13, [illegible] 10, [illegible] 4, [illegible] 0, [illegible] 11. [illegible] 5, [illegible] 0, షేక్ 6, [illegible] 4. [illegible] 14. మొత్తం 185. [illegible] : [illegible] 9.2-0-31-2 [illegible] 12-0-47-2, [illegible] 10-3-22-1, [illegible] 12-3-31-4.

ప్రధాని రాక సందర్భంగా రాజమండ్రి నుంచి ప్రత్యేక రైలు

[illegible], జనవరి 1: [illegible] రాజమండ్రి [illegible] [illegible] 1.30 గం.లకు [illegible] 12 గం.లకు చేరుతుంది. [illegible] సాయంత్రం 6.30 గం.లకు [illegible] 1.30 గం.లకు రాజమండ్రి చేరుతుంది. [illegible] [illegible] [illegible] రాజమండ్రి [illegible] విధంగా సౌకర్యం సమకూరుస్తారు.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది వూళ్లలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్రవారపత్రిక మరియు భారత అను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. [illegible] [illegible]

ఊరు	జిల్లా
[illegible]	నెల్లూరు
[illegible]	ప్రకాశం
[illegible]	
[illegible]	
[illegible]	

మేనేజరు ఆంధ్రపత్రిక

పోస్టు ద్వారా ఇంగ్లీషు

[illegible] 12 [illegible] ఇంగ్లీషు [illegible] [illegible] [illegible] రు. 40. [illegible] (ఎ.పి). [illegible] గుంటూరు-1. (ఎ.పి.)

కనిపించుటలేదు

జి. వి. గోవిందరాజన్

(3వసం. వైద్యవిద్యార్థి మద్రాస్ వైద్యకళాశాల) తేది13.11.75 నుంచి కనిపించడం లేదు.

ప్రియమైన రాజా!

నీవు మమ్మల్నందరిని మరచిపోయినావా? మేమంతా నీకోసం దుఃఖిస్తున్నాము. వెంటనే తిరిగి రావలసినది లేదా నీ ఆచూకి తెలియ చేయి. నాన్నగారి పరిస్థితి ఆందోళన కరంగావుంది.

పై వ్యక్తి ఆచూకి తెలిసినవారు దయచేసి క్రింది అడ్రసుకు తెలియజేయుండి.

ఎన్. జి. నవనీతన్.

25, రాజావీధి, గోపిచెట్టిపాళ్యం. 638452
పెరియార్ జిల్లా, తమిళనాడు, పోన్: 57.

ఆంధ్రసచిత్ర వారపత్రిక చదవండి!

3వ సిటిస్మాల్ కాజస్ కోర్టు మద్రాసు

సూట్ నెం. 2476 ఆఫ్ 1975

[illegible] ప్రభుత్వం తరఫున డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు మద్రాసు - వాది.

మెస్సర్స్ ఎస్కలిన్ కెమికల్ & పెయింట్ ఇండస్ట్రీస్ (ప్రై) లిమిటెడ్-ప్రతివాది.

మెస్సర్స్ ఎస్కలిన్ కెమికల్ & పెయింట్స్ ఇండస్ట్రీస్ ప్రై. లిమిటెడ్. గుంటూరు, ఆంధ్రప్రదేశ్.

[illegible] వివరాలను పరిశీలించి [illegible] రు. 124 మరియు వడ్డీ మరియు ఖర్చులతో సహా రాబట్టుకొనుటకు దాఖలైన పై దావాలో 8-1-1976 తేది ఉ. 11 గంటలకు మూడవ జడ్జి కోర్టు స్మాల్‌కాజస్ వారి యెదుటకు మీరు హాజరు కావలెను. హాజరు కానిచో ఎక్సపార్టీగా విచారించబడును.

జి. రాజన్

సిటి గవర్నమెంటు ప్లీడరు
వాది తరఫు కౌన్సిల్

ముట్లూరు గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు Roc. No 22/75

గుంటూరు తాలూకా ముట్లూరు గ్రామపంచాయితీకి ఈ క్రింద సుదహరించిన పనులు చేయుటకున్ను మరియు పబ్లిక్ హెల్త్ సిబ్బందికి యూనిఫారం డ్రస్సులు సప్లయి చేయుటకు తేది 9=1=76 వ తేది సాయంత్రం 2=30 గంటలకు యీ క్రింద సంతకముదారుచే సీల్డు టెండర్లు స్వీకరించబడి అదే రోజు సాయంత్రము 3 గంటలకు టెండరుదారుల సమక్షములో లేక వారి ఏజెంట్ల సమక్షంలో తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరములు	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన డిపాజిట్టు
1.	చింతా జనార్దనరావు ఇంటి వద్ద నుండి క్రిష్ణమూర్తి ఇంటివరకు గ్రావెలు రోడ్డు వేయుటకు	రూ. 1000	రూ. పై 50=00
2.	బొద్దురాయి నుండి ఉన్నాం సత్యనారాయణగారి ఇంటి వరకు గ్రావెలు రోడ్డు వేయుటకు	3400	170=00
3.	కాప సూరయ్య ఇంటి వద్ద నుండి ఫ్యాక్టరీ వరకు గ్రావెలు రోడ్డు వేయుటకు	1650	85=00
4.	గుత్తికొండవారి ఇంటి వద్ద నుండి బొద్దురాయి వరకు గ్రావెలు రోడ్డు వేయుటకు	1600	80=00
5.	గురవయ్య సమాధి వద్ద కల్వర్టు కట్టుటకు	2800	140=00
6.	లైబ్రరీ సెంటర్లలో సుంపు పూడ్చుటకు	900	45=00
7.	పాత పంచాయితీ ఆఫీసు బిల్డింగుకు రేకులు వేయుటకు	4000	200-00
8.	సీతారాముడు చెరువు నుంచి కారంపూడిపాడు-పోవు రోడ్డుకు గ్రావెలు పరపకము చేయుటకు	5000	250=00
9.	బస్సు స్టాప్‌వద్ద గ్రావెలు, పోలింగుతో లెవెలుచేయుట	5000	250=00
10.	జిల్లాపరిషత్ రోడ్డు నుండి యర్రయ్య బావి వరకు గ్రావెలు రోడ్డు వేయుటకు	1500	75=00
11.	గుంటూరు డొంక నుండి వట్టిచెరుకూరు పోవు రోడ్డుకు మట్టి రోడ్డు వేయుటకు	5000	250=00
12.	గోవిందువారి బావి నుండి మహాలక్ష్మమ్మ చెట్టు వరకు గ్రావెలు రోడ్డు వేయుటకు	4000	200=00
13.	ఆఫీసులో రేడియో పెట్టుటకు ఒక రూము కట్టుటకు	500	25=00

1975=76 సంవత్సరమునకు పబ్లిక్ హెల్త్ సిబ్బందికి యూనిఫారం దుస్తులు, పాదరక్షలు సప్లయి చేయుటకు.

(సం) కె సోమయ్య,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ప్రకటన

హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నం.I & నం. II సెంట్రల్ పి. డబ్ల్యు. డి హైదరాబాద్ నందు యీ క్రింద తెలిపిన నమూనా దరఖాస్తునందు తెలిపిన విధముగా సివిల్ ఇంజనీరింగ్ అప్రెంటీస్ ట్రయినీ నియామకమునకై యీ దిగువ తెలిపిన షరతులకు లోబడి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఖాళీలు : ఆరు (3 పట్టభద్రులకు & 3 డిప్లమాదార్లకు). (ఒకటి షెడ్యూల్డు కులమునకు మరియు ఒకటి షెడ్యూల్డు తెగలకు రిజర్వు చేయబడినవి).
2. అర్హతలు : యేదైనా గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి డిగ్రీ (సివిల్ ఇంజనీరింగ్) లేక దీనికి సమానం. లేక భారత ప్రభుత్వముచే గుర్తింపబడిన ఏ ఇన్‌స్టిట్యూట్‌నందైన పొందిన డిప్లమా (సివిల్ ఇంజనీరింగ్
3. వయస్సు : 1-1-1976 నాటికి 18-25 యేండ్లు, షెడ్యూల్డు కులము మరియు షెడ్యూల్డు తెగల అభ్యర్థుల విషయంలో 5 యేండ్లు సడలించబడును.
4. ట్రెయినింగ్ కాలము : 15-1-1976 నుండి ఒక యేడాది.
5. స్టైపెండు : పట్టభద్రులకు మరియు డిప్లమాదార్లకు వరుసగా నెలకు రూ. 250/- మరియు నెలకు రూ 150
6. ట్రెయినింగ్ స్థలము : (1) హైదరాబాద్‌నందు గల హైదరాబాద్, సెంట్రల్ డివిజన్ నం. I సి. పి. డబ్ల్యు. డి. హైదరాబాద్. (2) హైదరాబాద్‌నందు గల హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నం. II సి. పి. డబ్ల్యు. డి. హైదరాబాద్

కాంట్రాక్టు విషయము : ఎన్నికైన అప్రెంటీసులు భారత ప్రభుత్వము యొక్క నిర్ణీత ఫారమునందు కాంట్రాక్టు ముగింపు, ష్యూరిటీ వగైరాలను గురించి ఒక బాండును వ్రాసియివ్వవలెను సదరు బాండు యొక్క వివరములు యీ ఆఫీసునందు చూడవచ్చును.

సి పి డబ్ల్యు నందు అప్రెంటీస్‌నకై సివిల్ ఇంజినీరింగ్ డిగ్రీ/ డిప్లమాదార్ల నియామకమునకై దరఖాస్తు యొక్క నమూనా

1. పేరు :
2. ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి రిజిస్ట్రేషన్ నం :
3. పుట్టినతేది :
4. అడ్రసు : (1) పర్మా నెంటు (2) ప్రస్తుతపు
5. [illegible]

సంతకము

పై నమూనాలో దరఖాస్తులను యీ ఆఫీసునకు తేది 9-1-1976 నాటికి ధ్రువపత్రములు, సర్టిఫికెట్లు, డిగ్రీలు వగైరాల అటెస్టెడ్ కాపీలతో చేరునట్లు పంపవలెను.

(సం.) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,

హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నం. I

సి. పి. డబ్ల్యు. డి. సురాబ్బాగ్ హైదరాబాద్ 500001

విశ్వవిద్యాలయాల క్రీడలు :

గురునానక్, కేరళ జట్లకు ఛాంపియన్ షిప్

హైదరాబాదు, జనవరి 1 : ఇక్కడ లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన అంతర్ విశ్వవిద్యాలయ ఆటల పోటీలలో పురుషుల విభాగంలో గురునానక్ విశ్వవిద్యాలయం ఛాంపియన్ షిప్‌ను గెలుచుకొన్నది. ఆ విశ్వవిద్యాలయానికి 40 పాయింట్లు లభించాయి. ఢిల్లీ విశ్వవిద్యాలయం 36 పాయింట్లతో ద్వితీయ స్థానం వచ్చింది. కాలికట్, పంజాబ్ విశ్వవిద్యాలయాలు చెరి 19 పాయింట్లతో తృతీయ స్థానంలో ఉన్నాయి.

స్త్రీల విభాగంలో కేరళ విశ్వవిద్యాలయం 41 పాయింట్లతో ఛాంపియన్ షిప్‌ను సాధించుకొన్నది. బొంబాయి విశ్వవిద్యాలయం 28 పాయింట్లతో ద్వితీయ స్థానంలోను, పంజాబ్ విశ్వవిద్యాలయం 22 పాయింట్లతో తృతీయ స్థానంలోను వచ్చాయి.

వ్యక్తిగత ఛాంపియన్‌షిప్, స్త్రీల విభాగంలోనే కేరళ విశ్వవిద్యాలయానికి చెందిన పి. ఎం. సాలీన్‌కు వచ్చింది. ఆమె 16 పాయింట్లను సంపాదించుకొన్నది. పురుషుల విభాగంలో ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన రాంకుమార్ 13 పాయింట్లతో ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకొన్నారు.

కురుక్షేత్ర విశ్వవిద్యాలయానికి చెందిన కుమారి గీతాజుత్షి 800 మీటర్ల పరుగు పందెంలో 2 నిమిషాల 12.4 సెకన్లలో క్రొత్త రికార్డు [illegible]. ఇది వరకటి రికార్డు [illegible] 2.14.2 [illegible] గీతా [illegible].

స్త్రీల 100 మీటర్ల హర్డిల్స్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ఎస్తేరవి మిత్రా ప్రథమ స్థానంలో వచ్చింది. స్త్రీల హై జంప్‌లో కూడా ఆమె ప్రథమ స్థానంలో వచ్చింది.

స్త్రీల 100 మీటర్ల పరుగు పందెంలో వర్జీనియా కాస్ట్రో (బొంబాయి) ప్రథమ స్థానంలో వచ్చింది. మొన్న 200 మీటర్ల పరుగుపందెంలో కూడా ఆమె గెలిచింది.

మొన్న 400 మీటర్ల [illegible] 70 [illegible] కేరళ స్త్రీల జట్టు [illegible] మీటర్ల రిలేలో కూడా [illegible] సాధించింది.

కె. ఎ. సాదిక్ (కేరళ) 5103 పాయింట్లతో [illegible] గెలుపొందింది.

పురుషుల విభాగంలో ఢిల్లీకి చెందిన రాంకుమార్ 400 మీటర్ల పరుగుపందెంలో గెలిచారు. 1500 మీటర్ల పరుగు పందెంలో పంజాబ్‌కు చెందిన గురుబచన్‌సింగ్ 7 [illegible] పొందారు. మద్రాసు విశ్వవిద్యాలయానికి చెందిన ఎ. హిమాన్, డెకాత్లాన్‌లో 5874 పాయింట్లతో ప్రథమ స్థానంలో వచ్చారు.

20 కిలోమీటర్ల నడక పందెంలో [illegible]కు చెందిన వి. సి. జోసెఫ్ 1 గంటా 53 నిముషాల 56.6 సెకన్లలో లక్ష్యాన్ని చేరి విజేతగా వచ్చారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ పి. జగన్మోహనరెడ్డి విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు.

రెనే ఫ్రాంక్ ట్రోఫీ హాకీ :
రెండు ఆటలు డ్రా

మద్రాసు, జనవరి 1 : ఇక్కడ జరుగుతున్న రెనే ఫ్రాంక్ ట్రోఫీ అంతర్జాతీయ హాకీ పోటీలలో సింగపూర్, ఫ్రాన్సుల మధ్య, మలేసియా, పశ్చిమజర్మనీల మధ్య నిన్న జరిగిన పోటీ డ్రాగా ముగిసింది. సింగపూర్, మలేసియా జట్లకు ప్రేక్షకులు కొండంతంత ఉత్సాహాన్ని మద్దతును యిచ్చారు. అయినా లాభంలేక పోయింది. సింగపూర్, ఫ్రాన్సు జట్లు చెరి ఒక గోలును, మలేసియా, పశ్చిమ జర్మనీ జట్లు చెరిఒక గోలును సాధించాయి.

కాకినాడలో
మహారాష్ట్ర బ్యాంకు

కాకినాడ, జనవరి 1 : శాసన సభ్యురాలు శ్రీమతి జి. కమలాదేవి మహారాష్ట్ర బ్యాంకు శాఖకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ బి. వి. ఎస్. పాత్రుడు ముఖ్య అతిథిగా హాజరయారు. మద్రాసు అసిస్టెంటు డివిజనల్ మేనేజరు శ్రీ పి. ఎస్. ఎం. సుందరం స్వాగతంచెప్పారు. బ్యాంకు ఏజంటు శ్రీ పి. ఎస్. ఎస్. శర్మ వందన సమర్పణ చేశారు.

ఆర్య సమాజ్ 11 అంశాల సంస్కరణ కార్యక్రమం

న్యూఢిల్లీ, జనవరి 1 : సంఘాన్ని సంస్కరించడానికిగాను ఆర్యసమాజం అంతర్జాతీయ మహాసభ పదకొండంశాల కార్యాచరణ కార్యక్రమాన్ని ఆమోదించింది.

ఆర్యసమాజ రెండో శతాబ్దంలోకి కాలు పెడుతున్నదని, ఇన్ని సంవత్సరాలుగా ఆర్య సమాజ ప్రచారం చేస్తూ వచ్చిన ఆదర్శాలను అమలులో పెట్టటం అవసరమని ఈ కార్యక్రమం పొందుపరచబడిన తీర్మానం చెప్పింది.

ఈ మహాసభ ఆర్యసమాజం శతవార్షికోత్సవాల సందర్భంలో ఏర్పాటు చేయబడింది.

ప్రజాశ్రేయస్సుకోసం ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను ఏర్పరచుకునే కార్యక్రమాన్ని చేపట్టాలని సమావేశం సూచించింది. ఇందుకు కుమార్ సభలు (యువజనసంస్థలు), వీరాంగన సభలు (మహిళా సంస్థలు), వీర దళాలు వివిధ ప్రాంతాలలో ఏర్పాటు కావాలని, అవినీతి ఆలోచనలు లేని వారిని ఈ సంస్థల నిర్వాహకులుగా ఏర్పాటు చేయాలని సూచించబడింది.

వరకట్నానికి, కుల వ్యవస్థకు ఆచారాలకు వ్యతిరేకంగా ఒక ఉద్యమాన్ని నిర్వహించాలని కూడా సభ సూచించింది.

సభ మరో తీర్మానంలో ఆర్య సమాజం స్థాపకుడు స్వామి దయానంద్ పేరిట దేశంలో తగు చోట ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరింది.

భారతదేశం నుండి కులతత్వాన్ని నిర్మూలించడానికి శ్రద్ధగా కృషి సల్పాలని కేంద్ర వ్యవసాయ, నీటిపారుదల శాఖమంత్రి శ్రీ జగ్జీవన్‌రాం ఆర్యసమాజం అంతర్జాతీయ మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ కోరారు. కులతత్వం చేసినంత చెరుపు చివరకు విదేశీ దురాక్రమణ కూడా చేయలేదని ఆయన చెప్పారు.

గ్రామీణ స్త్రీలలో మూఢనమ్మకాలను వరకట్న దురాచారాన్ని పోగొట్టాలని, వారిని విద్యావతులుగా చేయాలని ఆయన కోరారు. ఈ ఉత్సవాల సందర్భంలో ఢిల్లీలో విశాల భారత భవనాన్ని నెలకొల్పాలని ఆయన సూచించారు.

అంతకు ముందు సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ హెచ్. ఆర్. ఖన్నా వేద సమ్మేళనానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆర్యసమాజం వారు స్వామి దయానంద ప్రచారం చేసిన ఆదర్శాలను తూ.చ. తప్పకుండా పాటించాలని కోరారు.

వేద సమ్మేళనంలో పండిత ధర్మదేవ విద్యామార్తాండ, మరో ఐదుగురు వేద పండితులను సన్మానించారు. కర్నల్(హర్యానా)లోని చౌధరి నారాయణ్‌సింగ్ ప్రతాప్‌సింగ్ ట్రస్ట్ తరఫున వీరిని సన్మానించారు. వీరికి రు. 500 నగదు, ఒక శాలువా, కొన్ని పుస్తకాలు బహూకరించారు.

వీరిపేర్లు: పండిత ధర్మదేవ విద్యామార్తాండ, పండిత విశ్వనాథ విద్యామార్తాండ, ఆచార్య వైద్యనాథశాస్త్రి, పండిత హరిశరణ్ సిద్ధాంతలంకార్, పండిత యుధిష్ఠిర్ మీమాంసక్, పండిత వీరసేన్ వేదశ్రమ, పండిత రామావతార్ వేదతీర్థ, డాక్టర్ కుసుమలతా దేవి, పండిత హరిశ్చంద్ర దర్శనాచార్య.

1975లో చరిత్రాత్మకమైన రీతిలో ఆర్థికాభివృద్ధి

న్యూఢిల్లీ, జనవరి 1 : 1975 సంవత్సరంలో దేశ ఆర్థిక రంగంలో వ్యవస్థాపూర్వకమైన మార్పులు తీసుకురాబడినవని, ఇది దేశ ఆర్థికాభివృద్ధిలో చరిత్రాత్మకమైన సంవత్సరమని అధికార పత్రిక ప్రకటన పేర్కొన్నది.

గుప్తధనం, సంపద అదుపులోను, దొంగ రవాణా తదితర సంఘ వ్యతిరేక కార్యకలాపాల అదుపులోను గణనీయమైన విజయం సాధించబడిందని, శ్రమించడం, ఉత్పత్తిని పెంపొందించే విషయంలో పరిశ్రమ కార్మికుల వైఖరిలో మార్పు కూడా సుస్పష్టంగా గోచరిస్తున్నదని, ఉత్పత్తిదారులు, కార్మికులలో క్రమశిక్షణ, లక్ష్యశుద్ధి కానవస్తున్నవని, ఇది దేశ భావి సౌభాగ్యానికి గొప్ప ఆస్తి వంటిదని ఈ అధికార ప్రకటన తెలిపింది.

ఈ ఏడాదిలో ఆర్థిక రంగంలో కీలక రంగాల్లో ఎన్నో ముఖ్యమైన ప్రయోజనాలు గడించడం జరిగింది.

ధరలకు వస్తువుల సరఫరా రంగంలో సాధించిన ముఖ్యమైన విజయం ద్రవ్యోల్బణం అదుపు 1975 వ సంవత్సరమంతా నిత్యావసర వస్తువుల ధరలు క్రమేణాతగ్గుతూ వస్తున్నాయి. టోకు ధరల సూచి 1974 సెప్టెంబర్ అంతంనాటికన్నా 1975 డిసెంబర్‌లో బాగా తగ్గింది. ద్రవ్యోల్బణానికి గురి అయిన పెక్కు ఇతర దేశాల ఇటీవలి చరిత్రలో, ద్రవ్యోల్బణం అదుపు విషయంలో ఇంతటి ఘన విజయం ఎన్నడూ సాధించబడలేదు.

ఈ రంగంలో విజయంతోపాటు, నిత్యావసర వస్తువుల సప్లయి పరిస్థితి కూడా మెరుగుపడడం గమనించదగినది. నేడు మన ఆర్థిక వ్యవస్థలో కొరతగా వున్న వస్తువు అంటూ ఏదీలేదని చెప్పవచ్చు. ఖరీఫ్‌పంట కూడా బాగా పండడంతో, ప్రభుత్వం ఆహార ధాన్యాల సప్లయి పరిస్థితిని మెరుగుపరచి వాటి ధరలను సహేతుకమైన స్థాయిలో వుంచడానికి వీలుకలిగింది.

పారిశ్రామికోత్పత్తి రంగంలో ప్రభుత్వ రంగంలో గణనీయమైన ప్రగతి సాధించబడింది. 1975 లో ప్రభుత్వరంగం పరిశ్రమల అభివృద్ధి, పారిశ్రామికోత్పత్తి మొత్తం రేటులో అధికంగావుంది. 1975 ఏప్రిల్ — నవంబర్ మధ్యకాలంలో ప్రభుత్వ రంగం పరిశ్రమల ఉత్పత్తి, అంతకు ముందు సంవత్సరం ఈ కాలంలోకన్నా 15 శాతం అధికంగా వుంది. 1975 ఏప్రిల్-అక్టోబర్ మధ్య విక్రయానికి తయారుగా వున్న ఉక్కు ఉత్పత్తి 16 శాతం, బొగ్గు ఉత్పత్తి 11 శాతం, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 9 శాతం పెరిగాయి. ఈ మౌలిక ఉత్పత్తుల పెరుగుదలతోపాటు, పెక్కు ఇతర ప్రభుత్వ రంగం పరిశ్రమల్లో కూడా ఉత్పత్తి గణనీయంగా పెరిగింది.

భారత భారీ విద్యుత్ పరికరాల సంస్థలో భారీ విద్యుత్ యంత్రాల ఉత్పత్తి 1975 ఏప్రిల్-అక్టోబర్ మధ్య 46 శాతం, ఇతర పరికరాల ఉత్పత్తి 25 శాతం పెరిగింది.

ఈ ఏడాది ఎరువుల ఉత్పత్తి బాగా మెరుగుపడింది. నత్రజని ఎరువుల ఉత్పత్తి 1975 ఏప్రిల్-అక్టోబర్ మధ్య 38 శాతం పెరిగింది. రెండు ప్రభుత్వ రంగం సంస్థలలో సిమెంటు ఉత్పత్తి 19 శాతం పెరిగింది.

విజయవాడ మహిళల వినోద కార్యక్రమం

విజయవాడ, జనవరి 1: అంతర్జాతీయ మహిళా సంవత్సరోత్సవాలు గత రాత్రితో ముగిశాయి. ఈ ఉత్సవాలకు శుభం, ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పల్కడానికి భారత మహిళామండలి ఆధ్వర్యాన నగరంలోనిమహిళా సంస్థలు గత రాత్రి మునిసిపల్ స్టేడియంలో దాదాపు నాలుగు గంటలసేపు వినోద కార్యక్రమాలను నిర్వహించాయి. కార్యక్రమాల నిర్వాహకురాలు శ్రీమతి కోకా రత్నమాలారావు తమ స్వాగత వచనంలో కడచిన ఏడాది అంతా సభలలోను, ప్రసంగాలలోను గడిపేశాం, అందుచేత ముగింపు నాడు వినోద కార్యక్రమాలతో వేడుక చేసుకొందామనుకుని వీటిని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. స్టేడియంలో వేదికకు అమర్చిన కొత్త వెల్వెట్ తెరను శ్రీమతి వసంతా సంగారాం ఆవిష్కరించి, అంతర్జాతీయ మహిళా సంవత్సరోత్సవాలను విజయవాడ మహిళలు యింత విజయవంతంగా జరపడం హర్షదాయకమన్నారు. స్త్రీ సంక్షేమశాఖ మహిళామండలి కొనుగోలు చేసిన రెండు కుట్టు మిషన్లను ఆమె పంచి పెట్టారు.

ఆ తర్వాత బాలికలు, మహిళలు చక్కటి కార్యక్రమాలను నిర్వహించారు. ప్రప్రథమంగా తోట పబ్లిక్ స్కూల్ మహిళా విభాగం వారు కుమారి [illegible] ప్రదర్శించారు. [illegible] "[illegible]" నాటిక ప్రేక్షకులను ఆనందింపచేసింది. ఎస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్. [illegible] మహిళా విభాగం [illegible] సంగీత [illegible] రమ, కుమారి హేమ మయూర, నాగ నృత్యాలు చూపరులను రంజింపచేశాయి. మైక్ లోపం వల్ల [illegible] "గురజాడ పెళ్ళి" మధ్యలో ఆగిపోయింది. ఆర్. ఎ. సి. మహిళా సంస్థ వారు [illegible] ప్రదర్శించారు. [illegible] "మహిళా మండలి" నాటిక [illegible] కార్యక్రమాలలో [illegible] మహిళా మండలులు [illegible] ఉపన్యాసాలు [illegible] దానికి కాదు, మహిళలు దేశానికి, సమాజానికి [illegible] ఈ నాటికను శ్రీమతులు సి. సరోజిని, సావిత్రి, [illegible] లక్ష్మీనారాయణమ్మ [illegible] ప్రదర్శించారు. [illegible]

నగరంలోని [illegible] మహిళా సంస్థలు [illegible] "మన తెలుగు [illegible]" [illegible]

కార్యక్రమం చివరలో శ్రీమతి ఇందిరా [illegible]

చైనా, రష్యాల మధ్య సన్నిహితత్వం: న్యూయార్క్‌లో ఊహాగానాలు

న్యూయార్క్, జనవరి 1: [illegible]

"ప్రతిపక్షాలు నన్ను విమర్శిస్తే పార్టీలో కొందరు చూస్తూ ఊరుకున్నారు": శ్రీమతి గాంధీ నిరసన

కామగటమారునగర్, జనవరి 1: దేశాన్ని [illegible] తప్పించి, [illegible] ముందు దేశాన్ని [illegible] "[illegible] వ్యక్తిని భారత ప్రజలు ఎప్పటికీ తమ నాయకుడిగా ఎన్నుకోరని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు కాంగ్రెసు మహాసభలో పేర్కొన్నారు.

కొన్ని నెలల క్రితం తమ ప్రభుత్వం పై ప్రతిపక్షాలు విమర్శల దాడిజరిపి విషయాన్ని ఆవిడ ప్రస్తావించి తమపై ప్రతిపక్షాలు విమర్శలు చేసినా తమ (ప్రధాని) సహచరులు కొందరు మాట్లాడకుండ ఊరుకున్నారని శ్రీమతి గాంధి అన్నారు. "ప్రధానిని ఎందుకు విమర్శిస్తున్నారు?" అని మాత్రమే వారు అన్నారని యిటువంటి వారు దేశాన్ని ఎలా రక్షించగలరనీ శ్రీమతి గాంధి ప్రశ్నించారు.

స్వర్గీయ లలిత్‌నారాయణమిశ్రా (మాజీ రైల్వేమంత్రి) పై ఆరోపణలు జరిగినప్పుడు తాము స్వయంగా ఫైళ్ళను చూశామనీ, స్వర్గీయ మిశ్రాకు వ్యతిరేకంగా ఏమీ కనిపించలేదనీ శ్రీమతి గాంధి చెబుతూ అప్పుడు కూడ కొంతమంది తమ వద్దకు వచ్చి శ్రీ మిశ్రాను తొలగించాలని కోరారనీ ప్రధాని వెల్లడించారు.

"నాపై విమర్శలు వచ్చినప్పుడు మీలో దాదాపు అందరూ నన్ను బలపర్చారు. అయితే కొందరు యీ విమర్శలకు మనస్తాపం చెంది, ప్రతిపక్షాలకు జవాబు చెప్పలేదు. ప్రధానిని ఎందుకు విమర్శిస్తున్నారని వారు అడిగి వూరుకున్నారు? అని శ్రీమతి గాంధి అన్నారు.

ప్రజల అభీష్టం ప్రకారం తాము పదవిలో వున్నామనీ యీపదవినితమకు ఎవరూ యివ్వలేదనీ, ప్రధాని అన్నప్పుడు సభికులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

శుభ్రతపట్ల ప్రధాని శ్రద్ధ

కొమగటమారునగర్, జనవరి 1: శుభ్రత పట్ల ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి గల శ్రద్ధను తెలియజరిచే ఒక చిన్న సంఘటన నిన్న ఇక్కడ కాంగ్రెస్ మహాసభలో జరిగింది. మహాసభ జరుగుతుండగా శ్రీమతి గాంధి తన ముందున్న బల్ల మీద దుమ్మును తుడిచి వేశారు.

ఒరిస్సా ముఖ్యమంత్రిణి శ్రీమతి నందినీ సత్పతి ప్రసంగిస్తున్న సమయంలో శ్రీమతి ఇందిరాగాంధి దుమ్మును దులపడానికి ఉపయోగించే పరికరాన్ని తీసుకుని బల్లను శుభ్రం చేశారు. ఇది చూసిన ప్రతినిధులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

అత్యవసర పరిస్థితి :
పంజాబ్ ప్రజల భాష్యం

పంజాబ్‌లోని పేద ప్రజలు ఎమర్జెన్సీ (అత్యవసర స్థితి)ని "అమన్ ఏజెన్సీ" (శాంతి సంస్థ)గా పిలుస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జైల్‌సింగ్ నిన్న కాంగ్రెస్ మహాసభలో రాజకీయ తీర్మానం గురించి మాట్లాడుతూ ప్రతిపక్షాలు గందరగోళాన్ని, సంక్షుభిత పరిస్థితిని సృష్టించిన దరిమిలా అత్యవసర పరిస్థితి ప్రకటనతో దేశంలో శాంతి, సుస్థిరత్వం, క్రమశిక్షణ, జాతీయ పునర్నిర్మాణాలకుసంబంధించి నవశకం ఆరంభమయినదని అన్నారు.

భారత జాతీయ కాంగ్రెస్ 75 వ మహాసభలకు నాలుగువేల మంది ప్రతినిధులు హాజరయినారు. 850 మంది ఎ. ఐ. సి. సి. సభ్యులలో 690 మంది కూడా ఈ సభలలో పాల్గొంటున్నారు.

ఆకాశవాణి

శనివారం, జనవరి 3

హైదరాబాద్—ఎ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 పొలం పనులు 6.55 కొత్త పాట 7.15 జానపద గేయాలు 7.30 చిత్రసీమ 8.30 వీణ.

మ. 12.40 కార్మికుల కార్యక్రమం 1.00 చిత్రసీమ 1.20 పాడి పంట 1.30 వీణ 2.10 లలిత సంగీతం 2.30 బాలానందం.

సా. 5.30 లలిత సంగీతం 5.45 వీణ 6.30 గ్రామసీమలు 6.55 మాటా—మంతీ 7.15 ఇల్లు వాకిలి 7.45 వార్తా వాహిని 8.00 రూపకం 8.15 జావళీలు 8.30 తె. ప్రసంగం 8.45 సం. రూపకం 9.30 జా. సం. కార్యక్రమం 11.10 ప్రసార సమాప్తి.

విజయవాడ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.50 పొలం పనులు 7.15 జానపద గేయాలు 7.30 వార్తా వ్యాఖ్య 7.45 రంగస్థలి 8.25 జిల్లా సమాచార లేఖ 8.30 ఎస్. సూర్యకుమారి.

మ. 11.45 చిత్రతరంగిణి 12.00 గానం 12.40 కా. కార్యక్రమం 1.00 చిత్రతరంగిణి 1.20 పసిడి పంటలు 1.30 కల్పలత 2.10 వీణ.

సా. 5.30 లలిత సంగీతం 6.20 కిన్నెర 6.30 యువవాణి 7.15 వంటసీమలు 7.45 వార్తావాహిని 8.00 పురాణ కాలక్షేపం 8.15 లలిత సంగీతం 8.25 రసమాధురి 8.30 ప్రసంగం 9.30 జా. సం. కార్యక్రమం 11.00 ప్రసారసమాప్తి.

విశాఖపట్నం

ఉ. 6.00 వందేమాతరం 6.05 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి.

మ. 1.00 మధురిమ 1.30 వేణువు 2.10 మధు మంజరి.

సా. 5.45 గానం 6.15 స్థానిక ప్రకటనలు 6.55 ఉషఃకాంతులు 8.15 చిత్రాంబరి భక్తి గేయాలు 11.10 ప్రసారసమాప్తి.

అప్పు
రు. 10,000ల వరకు [illegible] వ్యాపారాభివృద్ధికి, షాపులకు, [illegible] లకు, భూమి, ధియేటరు, మిల్లు, ఫ్యాక్టరీ, లిమిటెడ్ కంపెనీలు, పెద్ద పరిశ్రమలకు సహేతుకమైన వడ్డీకి మరియు సులభ వాయిదాలలో తిరిగి చెల్లించే పద్ధతిపై లభించును.
స్వస్తిక్ ఫైనాన్స్ కార్పొరేషన్
293/302, శాంతినివాస్, 2వఅంతస్థు,
వి. పి. రోడ్, ప్రార్థనసమాజ,
బొంబాయి.400004ఫోన్:381131

IDL - డెయిరీ ఫారం
IDL—కెమికల్స్ లిమిటెడ్.
కుకట్‌పల్లి — హైదరాబాదు.
IDL డెయిరీ ఫారం, కుకట్‌పల్లి, హైదరాబాదువద్ద క్రాస్ బ్రీడ్ ఆవులు అమ్మబడును. ఆసక్తిగలవారు అన్ని పని రోజులలో ఉ. 9 నుండి సా. 6 గం.మధ్య 20—1—1976 తేది వరకు సదరు పశువులను తనిఖీ చేసుకొనవచ్చును.
జనరల్ మేనేజర్ (ఆర్&డి)

బి-టెక్స్
తెల్లపు ఆయింట్‌మెంట్
తామర, దురద, చలి వలన కలిగే పగుళ్లు చిడుము మరియు మొటిమలకు
బి-టెక్స్, వడాల (బొంబాయి)

బినాకా టాప్ టూత్‌పేస్ట్
నోటికంతటికీ రక్షణకోసం

హాయిని గొల్పే ఆ కొత్తదనం...
వాడిచూడటమే మరి దానికి నిదర్శనం.

బినాకా టాప్‌లో వెల్లాచెదరయి వ్యాప్తి చెందే ప్రత్యేకమైన పదార్థమే అటువంటి హాయిని చేకూర్చి నోటికంతటికీ రక్షణ సమకూరుస్తుంది.

ఎందుకంటే...ఆ పదార్థం నోట్లో నలుమూలలా ఇట్టే వ్యాపించి దంతక్షయాన్ని కలిగించే సూక్ష్మక్రిములను నిర్మూలించి నోటి నుండి దుర్వాసనలు రాకుండా కాపాడుతుంది— అపూర్వమైన ఆ తాజాదనం మీకు మీపై మరింత నమ్మకాన్ని యిస్తుంది.

ఈ పరీక్ష చేసి మీరే చూడండి. బొగ్గును బాగా పొడి చేసి నీళ్లలో కలపండి. తర్వాత బినాకా టాప్ టూత్‌పేస్టును కొద్దిగా ఆ నీళ్లలో వేసి బాగా కలపండి. అది వెంటనే అన్ని వైపులకీ త్వరగా వ్యాపించి, నీళ్లలోని మురికినంతా ఒక పక్కకి నెట్టుతూ, నీటిని స్వచ్ఛంగా తేటగా ఎలా చేస్తుందో మీకే కనబడుతుంది. మీ నోటిలో కూడ బినాకా టాప్ సరిగ్గా ఇలాగే పనిచేస్తుంది.



"నా పంట నాట్యమాడుతూంది...
జై కిసాన్ ఎరువుల నుండి
వచ్చు ధనలాభం చూస్తూ!"

"నేను నా భూమికి తగిన మోతాదులో జై కిసాన్ ఎరువులను వేస్తాను. దీనివల్ల భూమి నాకత్యధిక పంటలనిస్తుంది! వివిధ భూములకు, పంటలకు అనువైన అత్యధిక పోషక ఆహారం జై కిసాన్ ఎరువులందున్నది. ఇప "జై కిసాన్" చిహ్నం గల ప్రకాశవంతమైన పసుపు రంగు జువారి షాపులలో సులభంగా దొరుకును".

జై కిసాన్...యూరియా, యూరంఫాస్, సంపూర్ణ
అధిక దిగబడులకు, అధిక లాభాలకు
అత్యంత శక్తివంతమైన ఎరువులు

JAI KISAAN
జువారి అగ్రో
కెమికల్స్
లిమిటెడ్, గోవా
ప్రాంతీయ విక్రయ
కార్యాలయాలు—
కర్నూలు, సికింద్రాబాదు,
పంజిం, బెంగళూరు,
హుబ్లి, నాగపూరు,
పూనా.
లింటాస్.ZUA.47-205 TL

గంటల పంచాంగం

శ్రీ రాక్షసనామ సం. మార్గశిర బ. పాడ్యమి :
1976వ సం. జనవరి, 2 శుక్రవారం, బ. పాడ్యమి: రా. 7.44 పూర్వాషాఢ, ప. 2 02, వర్జ్యం: రా. 10.13 మొదలు 11.51 వరకు.

1976వ సం. జనవరి 3 శనివారం తిథి: బ. విదియ రా. 7 51, ఉత్తరాషాఢ: ప. 2.36. వర్జ్యం: రా. 6.47 మొదలు 8 27 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 -- 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములకెల్లన్
(మహాభారతము)

శ్రీ రాక్షసనామ సం. మార్గశిర బ. పాడ్యమి :
శుక్రవారం

బారువా సూచన

కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలపై తన దృష్టిని ప్రధానంగా కేంద్రీకరించి పనిచేయాలని, అక్కడి పేద ప్రజలతో సమైక్యమై వారి పరిస్థితి మెరుగుపడేందుకు తోడ్పాలని 75 వ కాంగ్రెసు మహాసభ అధ్యక్షోపన్యాసంలో శ్రీ బారువా సూచించారు. నూటికి 80 వంతుల ప్రజలు గ్రామాలలో నివశిస్తున్న ఈ దేశంలో గ్రామ ప్రాంతాల సంగతి పట్టించుకోని ఏ పార్టీకి మనుగడ అన్నది సాధ్యం కాదు కనుక, కాంగ్రెసు ఇప్పుడున్న స్థితిలో తన దృష్టిని అటు మళ్లించి కృషిచేయాలని శ్రీ బారువా ప్రత్యేకించి చెప్పడంలో ఆశ్చర్యంలేదు.

జాతీయ ఉద్యమంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించిన రోజులలో, కాంగ్రెసు పార్టీకి పల్లె ప్రజల ఆదరణ, అండదండలే ఎక్కువగా ఉండేవంటె అతిశయోక్తి కాదు. అసలు భారతదేశం అంటే గ్రామ సముదాయమేనని అక్కడి కోటాను కోట్ల 'మూగజీవుల'ను ప్రబుద్ధం చేయనిదే స్వాతంత్ర్యోద్యమం సఫలం కాదని గుర్తించి, మహాత్మాగాంధీ తన వివిధ కార్యక్రమాల ద్వారా పల్లె ప్రజలలో సాంఘిక, రాజకీయ చైతన్యాన్ని ఎంతగా రగుల్కొల్పినదీ తెలిసిన విషయమే. నిరక్షరాస్యులైనా, స్వాతంత్ర్యం అంటే ఏమిటో తెలియకపోయినా, లక్షలకొలదీ ఉద్యమంలోకి ఉరికి అనేక త్యాగాలు చేసి కాంగ్రెస్‌కు ఎనలేని బలం చేకూర్చుతూ, అదొక సంస్థగాదు ప్రజా ఉద్యమం అని నిరూపించారంటే, అదంతా మహాత్ముని కృషి ఫలితమేనని చెప్పవచ్చు.

స్వాతంత్ర్యానంతరం పరిస్థితిలో మార్పు వచ్చి కాంగ్రెస్ పట్ల గ్రామీణ ప్రజల ఆదరాభిమానాలు కొంత సన్నగిల్లడం జరిగింది. స్వరాజ్యం వచ్చినా తమ స్థితిలో ఏ మార్పు లేకపోవడం, ఐదు పంచవర్ష ప్రణాళికలు అమలైనా, అభివృద్ధి ఫలితాలేమిటో తమ అనుభవంలోకి రాకపోవడం, దీనికితోడు గ్రామాభివృద్ధే తమ ధ్యేయమని చెప్పుకుంటూ వచ్చిన కాంగ్రెసు క్రమంగా గ్రామాలకు దూరమౌతున్నట్లు కనిపించడం ఇందుకు కారణం. ఇది గ్రహించడం వల్లనో ఏమోకాని కాంగ్రెస్ వైఖరిలో ఇప్పుడు మార్పు కనిపిస్తున్నది. పల్లె ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా పేద, బలహీన వర్గాల సముద్ధరణ కోసం కొన్ని కార్యక్రమాలు తలపెట్టింది. గరీబీ హఠావో శుష్కనినాదం కాదని చెబుతూ, 20 అంశాలతో ఒక ఆర్థిక కార్యక్రమాన్ని కూడా రూపొందించింది. వట్టి వాగ్దానాలతో కూడిన ప్రచారంకన్నా, ఇటువంటి నిర్దిష్ట కార్యక్రమాల ద్వారా ఎంతటి ప్రయోజనాన్ని సాధించవచ్చో వేరే చెప్పనక్కరలేదు. ప్రభుత్వాధికారం తనదే గనుక కాంగ్రెస్ పార్టీ నాందిగా ప్రారంభించిన ఈ కార్యక్రమాలే గాక, ఇంతకన్నా సమగ్రమైన కార్యక్రమాలను కూడా అమలు జరుపగలిగిన నాడు, గ్రామాభ్యుదయంతో పాటు అక్కడ తన పూర్వప్రాభవాన్ని కూడా పునరుద్ధరించుకోగలుగుతుందనడంలో సందేహం లేదు.

దేవీభాగవతము

పి. సూరిశాస్త్రి

షష్ఠ స్కంధము
172

ఇంతకు ముందు చేసిన దుష్కార్యానికి సిగ్గిక తలవంచుకొనుము! మేమందరము భార్గవుల పాపాత్ములము! కన్నుమిన్ను గానలేక అజ్ఞానముచే చేసిన మా తప్పిదాలన్ని మన్నించనా అర్హ! కృపామయులు మా కన్నులకింక చూపు కటాక్షించవా! ఇప్పటి నుండి హైహయులెల్లరు భార్గవుల ఎడల ఎట్టి వైరాలు [illegible] భయభక్తులతో మసులుకొనగలరు! ఈ విషయమై అందరు ఏకగ్రీవంగా శపథాలాదరింపగలరు! పసిపాపతో, మనిమిటితో నీవింక సుఖంగా జీవింపగలవు! మనుష్యుల నికనయినా అనుగ్రహింపరాదా?

ఆ బ్రాహ్మణి అమెరుల వివి మిక్కిలి ఆశ్చర్యపడి ప్రత్యుత్తరమిచ్చినది!

నాయనలారా! మీమీద నాకొకింతయైనా విద్వేషంలేదు! మీ కన్నులెందువల్ల పోయెనవో నేనెరుగను! తన బాంధవులనందరిని క్రూరాతిక్రూరంగా హింసించిన మీమీద ఆగ్రహించి నాయనవాడే మీకింతటి కఠిన శిక్ష విధించి ఉండవలెను! మీరొక్కమారు పాపమన్న మాటే ఆలోచించక స్త్రీ బాలవృద్ధులనే కాక గర్భాలలో ఉన్న శిశువుల నెందరినో నిర్దయులై వధించారే! అట్టి ఘోర పాతిత్య మెన్నటికయినా కట్టి కుడవదా? నిశ్చయంగా దురాత్ములయిన మీ నిర్మూలనార్థమే నా పసిపాప అవతరించి ఉండవలెను! నా పూరువన్న గర్భంలో చిరకాలం నుంచి నివసించి ఆ జగజ్జనయిత్రి కటాక్షం వల్లనే ఈ తడు వేదవేదాంగాలన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకున్నాడు! అనంతరమే నా తనూజుడయి అవతరించాడు. తన వంశీయులనెంతో మందిని వధించినందువల్ల ఈ ఔర్వుడు మీమీద మిక్కిలి ఆగ్రహించి ఉండవచ్చును. మీరతని ప్రగాఢ భక్తిశ్రద్ధలతో ప్రార్థించి ప్రతిమాలుకున్న ఎడల అతని వేడిమి తప్పక తగ్గిపోయి, మీకెల్లరికి క్షేమం కలుగగలదు.

హైహయులు లా ఆనతి శిరసావహించి అతి వినతులయి ఆ ఔర్వుని బహు భంగుల ప్రస్తుతించి తమ అపరాధాలన్ని మన్నించవలసినదని వేడుకున్నారు. ఆ కుమారుడంతట ప్రసన్నుడయి అంధులయి కుములుతున్న ఆ నృపులపై కరుణార్ద్ర వీక్షణం ప్రసరింపజేసి "నృపాలకులారా! ఆ విధివిధానమెవ్వరు తప్పించలేరు! ఇందువల్లనే భార్గవులతోబాటు మీకింతటి ఘోరాపద ఘటిల్లినది. ఇక మీమీ దృష్టులన్ని మీరాడు సంప్రాప్తింపగలవు! ఇటుపైన్నటు భార్గవుల కెల్లరికి శుభం చేకూరగలదు! మీరాలింక మీమీ నెలవులకు తరలిపోవచ్చును!" అని అనుగ్రహించాడు.

మరుసటి క్షణంలోనే వారికి దృష్టులన్ని మునుపటలతో వికసించి అపూర్వానందం కలిగించింది. వారంతట తిరిగి ఆ ఔర్వుని మనోజ్ఞ సేవించి తమ నివాసాలకు తరలిపోయినారు. ఆ బ్రాహ్మణి ఇనుమడించిన ప్రేమతో ఔర్వుని ఎత్తుకుని తన వారితో కలిసి స్వకీయాశ్రమానికి మరలి సుఖంగా తన మనుగడ కొనసాగించుకున్నది! ధనలోభంతో స్వైరవృత్తి, దుష్కృత్యంకు ఉపక్రమించిన ఆ హైహయుల కెల్లరికి చివరకు ఎటువంటి దుర్గతి పట్టినదో, గ్రహించుకున్నావా మహారాజా!

ఆ మహీశ్వరుడంతట ప్రఫుల్ల వదనుడయి అంజలి ఘటించి "సాత్యవతేయ మునీంద్రా! మా భరతవంశీయులకు అందరికి భరతుడు ఆదిపూరుషుడని, యాదవులకెల్లరికి యదువు ప్రథముడని ఆలకించి ఉన్నాను. ఇదే తీరులో హైహయుల కెవ్వరయినా హైహయుడన్న ప్రధాన పురుషుడున్నాడా? లేకపోయిన ఎడల వారు హైహయులెట్లు కాగలరు? కరుణించి నాకాతని అద్భుత వృత్తాంతం వినవలసిందిగా ఆనతీయవలసినది" అని తన కుతూహలం వ్యక్తీకరించుకున్నాడు. కృష్ణద్వైపాయనముని తిరిగి అమృత ధారా మధుర ప్రసంగంతో అతని సందేహం తొలగించాడు.

హైహయ చరిత్ర

జనమేజయ మహారాజా! సూర్యదేవుని కుమారుడు రేవంతుడు ఒకనాడు, ఉచ్చైశ్శ్రవమన్న దేవేంద్రుని అశ్వరత్నం మీద అధిరోహించి విష్ణుదేవుని సందర్శనార్థమై వైకుంఠ లోకానికి విజయం చేశాడు. ఆతడు అతిలోక సౌందర్యశాలి. ఆ హయమంతకన్న మిక్కిలి సొగసయినది. సాగరంలో తన తోబుట్టువయి జన్మించిన ఆ వారువం వైపు, ఆ రేవంతుని వైపు చూచి శ్రీదేవి పట్టరాని అచ్చెరువుతో నిలువునా నిశ్చేష్టితురాలయింది.

నారాయణదేవుడంతట "దేవీ! ముల్లోకాల ఒక్కవారుగా మోహింపజేస్తూ అశ్వారూఢుడయి వస్తున్న ఆ సుందరాకారుడెవ్వరు?" అని ప్రశ్నించాడు. ఆ హయం పైని [illegible] దృష్టిలో లీనమైన లక్ష్మీదేవి నారాయణుడు మాటలనే వినంగా ప్రశ్నించినా ఉత్తరమీయ రాలయినందువల్ల, [illegible] పలుకలేదు. ఆ దేవాధిదేవుడు ఆ ధోరణి గమనించి మిక్కిలి ఆగ్రహించి "సింధుకన్యా! ఏ వ్యామోహంలో ఆ సుందరం పైనదే మనగా చూస్తున్నావు? ఎన్నిమారులు ప్రశ్నించినా ప్రత్యుత్తరమీయవేమి? సర్వత్ర రమణమే నీస్వభావమైనది! ఇందువల్లనే నీవింక రమ [illegible]! ఒక్క చోట నిలువలేక సదా సంచరించే స్వభావం నీది! ఈ హేతువు చేత చంచల అన్న సార్థక నామధేయం నీకేర్పడు గాక! నా సాన్నిధ్యంలోనే నిలిచినా, ఆ హయరత్నం మీది వ్యామోహంతో పరవశురాలవయినావు! కనుక నీవింక మానవలోకంలో ఆడు గుర్రం రూపులో అవతరింతువు గాక!" అని శపించాడు.

ఆ శాపం విన్నంతలోనే లక్ష్మీదేవి అదిరిపడి ప్రాణేశ్వరు డాదేవదేవుని పాదాలపై వాలి ప్రణమిల్లి వలవల విలపిస్తూ మిక్కిలి దైన్యంతో మొరపెట్టుకున్నది.

లోకాధీశ్వరా! ప్రభూ! నామీద నీకావంతయినా కరుణలేదా? సన్నీ ప్రకారంగా దారుణంగా శపించడం న్యాయమేనా? సహజంగా నా ఎడల పేరుకున్న ప్రేమయావత్తు ఇంతలోనే వమ్మయిపోయినదా? ఎన్నడు నామీద కోపించి ఎరుగని వెన్నవంటి నీ మనస్సు ఈ మాత్రానికే కఠిన పాషాణమయినదా? అయ్యో! ఒక్క క్షణమయినా నిన్ను విడనాడి జీవించగలనా? ఈ క్రూర శాపానికేదో విధంగా అవధి నిర్ణయించకపోయిన ఎడల, ఇదిగో! ఇప్పుడే నీ సమక్షంలోనే ప్రాణాలుజ్జగించగలను' సుమా!

విష్ణుదేవు డావినతి విని కృపార్ద్ర చిత్తుడయి "శ్రీదేవీ! నీ గర్భవాసంలో అన్ని విధాలా నాతో సమానుడయిన కుమారుడుదయించిన అనంతరమే తప్పక నీకీ శాపం నుండి విముక్తి సంప్రాప్తింపగలదు' అప్పైన శీఘ్రమే నీవు తిరిగి యిచ్చటికి విచ్చేసి నాతో సుఖించగలవు!" అని సమాశ్వాసించాడు.

జనమేజయుడా అపూర్వ వృత్తాంతం విని "వేద నిధీ! కాలవశం వల్ల ఆ తీరులో తీవ్ర శాపగ్రస్తురాలయిన ఆ ఇందిరాదేవి పతి వియోగంతో ఎంతకాలం కుమిలి కుమిలి పలవించినది? అప్పైన ఆ స్వాధీనాయం శీఘ్రంగా మరల కలిగినదా?" అని [illegible] ఆశ్చర్యంతో ప్రశ్నించాడు. వ్యాసమహర్షి సుమధుర ప్రత్యుత్తరంతో అతని కుతూహలం నివారించాడు.

ఆ రేవంతుడంతట ఆ పద్మనాభుని క్రోధ వైఖరి గమనించి, అది సందర్భం కాని తరుణం కాదని గ్రహించి సర్వరను నమస్కరించి త్వరితం నివాసానికి మరలిపోయినాడు. అప్పైన జనకుడు సూర్యదేవునకు జరిగిన వృత్తాంతం యావత్తు పూసగుచ్చినట్లు నివేదించాడు.

అటు పిమ్మట ఆ లక్ష్మీదేవి విష్ణు మహాత్ముని ప్రణమిల్లి ఆ దేవుని అతి [illegible] స్వరంలో ఆదేశమీయని మానవలోకంలో [illegible] సూర్య భార్య పతివ్రతనస్వాదించిన పవిత్ర స్థానంలో తన నెలవేర్పరుచుకున్నది. అది తమసా యమునా నది సంగమ ప్రదేశంలో సర్వకామప్రదమని పేరెన్నికగన్న సువర్ణాక్ష పుణ్యక్షేత్రము. దానికొకింత ఉత్తర భాగంలో మనోహరమయిన అరణ్యంలో తన ఆశ్రమం రూపొందించుకుని ఆ శ్రీదేవి దానిలో బడబారూపం ధరించినది.

అనంతరం పది భుజాలతో, అయిదు ముఖాలతో, మూడు నేత్రాలతో గల చర్మధారి ఆ మహాశివదేవునిమూర్తి మనః పద్మం మధ్య భాగంలో నిలిపి ఏకాగ్ర చిత్తముతో ప్రగాఢ భక్తితాత్పర్యాలతో తీవ్ర తపస్సుపక్రమించినది. ఆడు గుర్రం రూపులో ఆ రమాదేవి ఆ ప్రకారంగా వెయ్యి దివ్య సంవత్సరాల పర్యంతము మహోగ్ర తపశ్చర్య కొనసాగించిన పిదప ముక్కంటి వృషభ వాహనంపై అధిరోహించి ప్రమథ గణాలతో పార్వతీ సహితుడయి సమక్షంలో సాక్షాత్కరించాడు. కమలాలయాదేవి ఆ చంద్రశేఖరుని కృపార్ద్ర దృష్టికెంతో సంతోషించి ఇనుమడించిన భక్తిశ్రద్ధలతో పూజ లాచరించినది. హరదేవుడంతట ఆ మంగళదేవత వైపవలోకించి ఆదరభరిత స్వరంతో ప్రశ్నించాడు.

శుభస్వరూపిణీ! నీవింతటి నిరంతర తపశ్చర్య ప్రారంభించడానికేమి కారణము? నీ ప్రాణపతి సర్వలోక సంరక్షకుడు. ప్రపూర్ణ భక్తిశ్రద్ధలతో అర్థించినంతలోనే సర్వ మనోరథాలు నెరవేరుస్తున్నాడు. అటువంటి మహనీయుని మాటే తలపెట్టక నన్ను గూర్చి ఇంతగా ఘోర తపస్సాచరిస్తున్నావేమి? ఇన్నివిధాల వినుతిస్తున్నావేమి? భామినుల కెల్లరికీ ప్రాణేశ్వరుడేకదా, పరమ దైవము? ఎటువంటివాడయినా అతనినే తప్ప వేరొకరి నెవ్వరిని కలలోనయినా తలపెట్టరాదని నీవెరుగుదువు గదా! మరి ఈ తపోవనంలో నెలవేర్పరుచుకుని సదా నన్నే ధ్యానిస్తున్నావేమి? దీనికేమి కారణము?

రైతులకు సలహాలు

లేట్ వరి అంటే లేట్ వరి సాగుచేసే ప్రాంతాలలో ఈ పైరుకు ఎరువుల వాడకం విషయంలో జాగ్రత్త తీసుకోవాలి. ఈ పైరుకు సాధారణంగా దుక్కిలోనే కొంత భాగం ఎరువులు వేసి ఉంటుంది. ఈ ఎరువులను చాలా ప్రాంతాలలో నూటికి నూరుపాళ్ళు వాడుతున్నారు. అయినప్పటికీ కేవలం నత్రజని ఎరువులను వాడటం ఎక్కువగా ఉన్నది. ఈ సందర్భంలో వరి పండించే రైతులు ముఖ్యంగా గమనించవలసిన విషయం ఏమిటంటే: నత్రజనితోబాటు భాస్వరం, పొటాష్ ధాతువులు కూడ రైతుకు ఎంతో అవసరం. కాబట్టి కేవలం నత్రజని ఎరువునే గాక భాస్వరం, పొటాష్ ఎరువులను కూడ ఈ పైరుకు వాడటం అవసరం. అయితే ఈ ఎరువుల వాడకం భూసార పరీక్షా ఫలితాలనుబట్టి వాడటం లాభదాయకంగావుంటుంది. వరి పైరుకు దమ్ములో వేయటానికిసూటి ఎరువులకు బదులు సంకీర్ణ ఎరువులను వాడటం మంచిది. ఎందుకంటే ఈ సంకీర్ణ ఎరువుల్లో పైరుకు కావలసిన నత్రజని, భాస్వరం, పొటాష్ ధాతువులు మూడు కూడా ఒకేసారిగా లభ్యమవుతాయి. ఈ ఎరువులు ఈ మూడు ధాతువులను వివిధ పాళ్ళలో కలిగివుండి మార్కెట్‌లో సులభంగా లభ్యమవుతున్నాయి. సూటి ఎరువుల కంటే ఇవి తక్కువ ధరకే లభ్యమవుతున్నాయి కూడా. ఇక ఎరువులను సక్రమంగా వాడటం అనేది కూడా ముఖ్యంగా గమనించవలసిన అంశం. అంటే ఈ ఎరువులను సరైన పాళ్ళలో, సకాలంలో సరైన పద్ధతిలో వేయటంవల్లనే ఇవి పైరుకు బాగా వినియోగపడి తద్వారా దిగుబడులను ఎక్కువగా పొందేందుకు వీలవుతుంది.

గోధుమపైరును సాగు చేసే చోట్ల పైరుదశనుబట్టి ఇప్పుడు రెండవసారి తడిపెట్టాలి. అంటే గోధుమ విత్తిన సుమారు నలభై ఐదు రోజులకు అంటే కణుపులు ఏర్పడేటప్పుడు పైరుకు తడి పెట్టటం అవసరం. తేలిక భూముల్లో గోధుమనువేసిన చోట్ల ఇప్పుడు రెండవసారి పైరు మీద వేసే నత్రజని ఎరువును కూడ ఇప్పుడు వేయటం అవసరం. ఈ భూముల్లో హెక్టారుకు పదిహేను కేజీల నత్రజనిని ఇప్పుడు పైరుకు తడిపెట్టేటప్పుడు వేయాలి.

మొక్కల పెరుగుదలను బట్టి పొగ తోటలలో మొక్కల తలలు త్రుంచటం చేయాలి. మొక్క పెరిగి పూత ప్రారంభించిన వెంటనే తల త్రుంచినట్లయితే ఆకునాణ్యత పెరుగుతుంది. తలలు త్రుంచిన తరువాత ఆకుల చంకలలో పిలకలు రావటం ప్రారంభమవుతుంది. ఈ పిలకలను తరచు తీసివేస్తుంటేనేగాని తలలు త్రుంచిన ఫలితం లభించదు. (ప్ర. స. శా.)

చిత్రవిచిత్రం

శ్రీకాంత్‌కు శుభోదయం

అభ్యుదయ రచయిత శ్రీకాంత్‌గారికి ఈ మధ్యనే సినిమావారి [illegible] వచ్చింది. వారు వ్రాసిన "పొన్నారంగాలు" అనే రచన సినిమాగా ఈ ఏడాది వెలువడింది. [illegible] పాటలో శ్రీకాంత్‌గారి రచనకు అవార్డు రావ

డం ప్రశంసనీయం చిన్నవయస్సులోనే విజ్ఞుల మెచ్చుకోలుకు పాత్రమైన శ్రీకాంత్ విగర్వి, నిరాడంబరుడు, సహృదయి.

నెల్లూరుజిల్లా సీతారామపురంలో జన్మించిన శ్రీకాంత్, గుంటూరు హిందూకాలేజీలో పట్టభద్రుడై, కొన్నేళ్ళు విశాలాంధ్ర సబ్ ఎడిటరుగానూ, కొన్నేళ్ళు ప్రజాశక్తి, ప్రగతి వారపత్రికల సంపాదకవర్గ సభ్యుడిగానూ పనిచేసి విశేషానుభవం గడించారు

శైశవంనుంచీ ఏదో వ్రాయాలన్న తృష్ణ, పట్టుదల వుండేవి శ్రీకాంత్‌కు అందుకే సరి శ్రమించి, రచనలుచేయడంలో ప్రతిభాశాలి అనే పేరును అచిరకాలంలోనే ఆర్జించగలిగారు శ్రీకాంత్. "ప్రేమకు కత్తిపోట్లు" అనేనవల వీరి మొదటి రచన.

శ్రీకాంత్‌గారి సత్తాను గుర్తించిన పి. చిన్నపరెడ్డి తన "మనిషిలో మనిషి" చిత్రానికి సంభాషణా రచయితగా శ్రీకాంత్‌గార్ని పెట్టుకున్నారు. ఆ చిత్రంలోని డైలాగ్స్ వింటుంటే శ్రీకాంత్‌గారు తనలో ఎంతటి విజ్ఞానాన్ని జీర్ణించుకుని వున్నారో అర్థమవుతుంది. గ్రామ్య వాతావరణానికి సరిపోయే మాటలు రచించడంలో మేటి మన శ్రీకాంత్ అని "మనిషిలో మనిషి" చిత్రం విడుదలయ్యాక అందరూ అనకపోరు. హాస్యరసాన్ని మాటల ద్వారా ఎలా వెల్లడి చేస్తే బాగుంటుందో అలా సాగించారు తన కలాన్ని శ్రీకాంత్ పై చిత్రంలో.

తిలక్‌గారి "భూమికోసం"లో పాటలు వ్రాశారు. అనుపమ (తిలక్‌గారిసంస్థ) వారి తదుపరి చిత్రానికి, మాధవీవారి (చిన్నపరెడ్డి) సంస్థ తర్వాతి చిత్రానికి శ్రీకాంత్‌గారే రచన చేస్తున్నారు. ప్రముఖ గుణచిత్ర నటుడు నాగభూషణంగారు ఫిబ్రవరి నుంచి ప్రదర్శించబోయే ప్రజానాట్య మండలివారి "అందరూ బతకాలి" నాటకాన్ని వ్రాసిన వారిలో శ్రీకాంత్ ఒకరు. ఎన్నో డబ్బింగ్ చిత్రాలకు పాటలు వ్రాశారు. ఇప్పుడు "ప్రేమబంధం" (అక్కినేని హీరోగా నటించిన తమిళచిత్రం) అనే ఆనే చిత్రానికి (డబ్బింగ్) అయిదు పాటలు వ్రాశారు శ్రీకాంత్.

ఒక పెద్ద చిత్రనిర్మాణ సంస్థ నుండి త్వరలోనే శ్రీకాంత్‌గారికి పిలుపువచ్చే సూచనలు కన్పిస్తున్నాయి. శ్రీకాంత్ లాంటి యువ రచయితలను ప్రోత్సహించడం అందరి కనీస ధర్మం.

శ్రీనివాస్

లేఖలు

ఈద్‌గాకు గోడ కట్టించుకోలేని స్థితి

ఆర్యా, అనంతపురం జిల్లా గుత్తి తాలూకా వజ్రకరూరు గ్రామములో సుమారు రెండు వందల యాభై ముస్లిం కుటుంబాలున్నాయి. అందులో యాభయి కుటుంబాలు ధనవంతులవి. వందకుటుంబాలు కూలీనాలి చేసుకుని బ్రతికే పేదలు. వంద కుటుంబాలు మధ్య రకం గల వాళ్లు. ముస్లింలు సంవత్సరానికి రెండు సార్లు జరిగే పవిత్ర రంజాన్, బక్రీద్, పండుగలు (ఈదుల్ ఫితర్ ఈదుజ్జుహా) జరుపే ఈద్‌గా (ప్రార్థన చేయుటకు నమాజు చదివే స్థలం)కు అట్టి గోడ కట్టించుకోలేకున్నారు. గుత్తి తాలూకా వజ్రకరూరు నుంచి ఆరు మైళ్ళ దూరంలో [illegible] గ్రామంలో ముస్లిం పదిహేను ముస్లిం కుటుంబాలున్నాయి. అక్కడ ఈద్‌గాకు చక్కటిగోడ నిర్మించబడి ఉంది. ఎంత శోచనీయమైనా గమనించగోర్తున్నాను.

జి. మస్తాన్‌సాహెబ్, ఎల్. ఆర్. పి. ఎస్. అండ్ పి. సి., వజ్రకరూరు.

లెవీ మాఫీ

ఆర్యా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఈ సంవత్సరము వ్యవసాయదారులకు, ఎరువుల ధరలు, క్రిమిసంహారక మందుల ధరలు విషయంలో చేసిన [illegible]. [illegible] ఈ సంవత్సరం [illegible] తెగులు వలనే కొన్ని ప్రాంతములలో పంటకు విపరీతమయిన నష్టము కలిగింది. ఈ తెగులు కృష్ణా జిల్లాలో చాలా భాగము పైరు గురి అయినది. గత సంవత్సరము ఎకరాకు 20 బస్తాలకు పైబడి పండిన చేలు ఈ సంవత్సరము 10 బస్తాలు కూడా రాలేదు. తెగులు బారినా మిగిలిన భూముల్లో నష్టము మరింత తీవ్రంగా ఉన్నది.

ఇట్టి స్థితిలో సామాన్య రైతు దీన స్థితిలో ఉండగా, ప్రభుత్వంవారు ఈ సంవత్సరము నుండి ఎకరా భూమి నుండి లెవీ విధించుట దురదృష్టకరము. ఇది సామాన్య రైతు మోయలేని భారము. అందుచే పై తెగులుకు గురిపడిన ప్రాంతములలో లెవీ మాఫీ చేయించగలందులకు ప్రభుత్వంవారిని కోరుచున్నాను.

కానుకొల్లు వెంకట కోదండరామారావు, పాతనెమ్మనూరు, గుడివాడ తాలూకా, కృష్ణా జిల్లా.

బహుమతులు ఇవ్వాలి

ఆర్యా, 1975వ సంవత్సరమున మనము రెండు ఉత్సవములను జరుపుకున్నాము. అవి 1. అంతర్జాతీయ మహిళా సంవత్సరము. 2. ప్రపంచ తెలుగు మహాసభలు. కనుక ప్రభుత్వం వారు 1975వ సంవత్సరంలో నిర్వహించిన [illegible] 2 [illegible] బహుమతులు అంతర్జాతీయ మహిళా సంవత్సరం, ప్రపంచ తెలుగు మహా సభల [illegible] 1976లో బంగారుపతకం, వెండిపతకం, [illegible] ఈ రెండు బహుమతులు ఇవ్వవలసినదిగా ప్రభుత్వంవారిని కోరుచున్నాను.

జాకీ దుర్గాప్రసాద్, రావేటి ప్రకాష్ రావు, [illegible], విజయవాడ

సుల్తాన్‌పూర్ సమస్యలు

ఆర్యా ! మా [illegible]లో వైద్య సౌకర్యం సరిగ్గా లేదు. మా వూరికి ఒక్క [illegible] లేదు. రోడ్డుకి మురికి కాలువ లేదు. ఇలాంటి ఇతర లోపాలు.

ఎస్. అంజయ్య, సుల్తాన్‌పూర్, కరీం

వెండి, బంగారం ధరలు

జనవరి, 1 :

హైదరాబాద్ మార్కెట్:

బంగారం 1 తులం	రు. 610.00
వెండి కిలో	రు. 1140.00
„ 10గ్రాములు	రు. 12.00

రాశిఫలం

2-1-76 శుక్రవారం

శా సం. 1897 పుష్య మాసం 12

★ మేషం: అనుకూలమైన వార్తలను వింటారు. ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ వృషభం: చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. ప్రయాణాల్లో శ్రమకు గురికాగలరు.

★ మిథునం: మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ కర్కాటకం: వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

★ సింహం: వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

★ కన్య: మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది.

★ తుల: సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

★ వృశ్చికం: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుంటారు. రావలసిన డబ్బు అందుతుంది.

★ ధనుస్సు: వృత్తి వ్యాపారాల్లోను మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణాలు వాయిదాపడతాయి.

★ మకరం: మీ తాలూకు వస్తువులు పోవచ్చును. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు.

★ కుంభం: రావలసిన డబ్బు అందుతుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన విషయాలను తెలుసుకుంటారు.

★ మీనం: ప్రయోజనం గల పని ఒడంబడికలు ఏర్పడతాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

— మహేష్

ఇండియన్ సైన్సు కాంగ్రెసు: ఆరు దశాబ్దాల కృషి చరిత్ర

(విశాఖపట్నంలో ఈ జనవరి 1 నుంచి 7వ తేదీ వరకూ జరుగనున్న 63వ అఖిల భారత విజ్ఞాన శాస్త్రవేత్తల మహాసభకి 3వ తారీకున ప్రధాని ఇందిరాగాంధి ప్రారంభోత్సవం గావించనున్నారు. ఆంధ్రదేశంలో ప్రప్రథమంగా జరుగుతున్న ఈ మహాసభలను నిర్వహిస్తున్న "ఇండియన్‌సైన్సు కాంగ్రెసు" పుట్టుపూర్వోత్తరాలనుతెలియచేసే ఈ వ్యాసం ఇక్కడ పొందు పరుస్తున్నాం. —సం).

"భారతదేశంలో వైజ్ఞానిక దృక్పథం తక్కువగావుంది. విజ్ఞానశాస్త్రవేత్తలందరినీ సంఘీటితపరచి, ఏటా విజ్ఞాన శాస్త్రవేత్తల మహాసభలు జరిపిస్తూవుండడం వలన దేశంలో విజ్ఞాన శాస్త్రం ఆసక్తి పెరుగగలదు" ఈ అభిప్రాయాన్ని 1910లో ప్రభుత్వ విజ్ఞానశాస్త్రవేత్తలు ప్రొ. పి. ఎస్. మెక్‌మోహన్, ప్రొ. జె. ఎల్. సిమన్‌సెన్ వెలిబుచ్చారు. ఈ అభిప్రాయాన్ని వెలియజేస్తూ 1911లో దేశంలో కొంత మంది శాస్త్రవేత్తలకి వీరు సర్క్యులర్లు పంపారు. కాని వారి భావాలకి తగినంత ప్రోత్సాహం లభించలేదు. పైగా కొందరి విమర్శలు కూడా ఎదురయ్యాయి. అయినా ఈ ఉభయులూ నిరుత్సాహపడక ముందుకి సాగారు. దేశంలోని ప్రసిద్ధులయిన 17 మంది విజ్ఞాన శాస్త్రవేత్తలను ఎన్నికచేసి, ఒక కమిటీగా వారితో ఏర్పాటు చేసి, ప్రప్రథమ మహాసభ జరుపడానికి 1912లో వారు కృషి ప్రారంభించారు. ఆకృషి 1914 నాటికి ఫలించింది. విజ్ఞాన శాస్త్రవేత్తల ప్రథమ మహాసభ 1914 జనవరి 14, 15, 16 దినాలలో కలకత్తాలోని "ఏషియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్" వారి భవనంలో జరిగింది. అప్పుడు కలకత్తా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలరైన సర అశుతోష్ ముఖర్జీ ఈ సంస్థకి ప్రథమ అధ్యక్షుడుగాను, ప్రముఖ పక్షిశాస్త్రవేత్త డా. డి. హూపర్ కార్యదర్శిగాను ఎన్నుకున్నారు. ఈ ప్రథమ మహాసభకి సుమారు 100 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

1914 నుంచీ నేటి వరకూ అనేక చారిత్రక సంఘటనలు జరిగాయి. రెండు ప్రపంచ యుద్ధాలకి దేశం గురిఅయింది. భారతదేశం స్వాతంత్ర్యం సాధించుకుంది. సాంఘిక, రాజకీయ రంగాలలో అనేక తీవ్రమయిన మార్పులకి దేశం లోను అయింది. దేశంలో విజ్ఞాన శాస్త్రం విషయంలో ఈ సంస్థ కార్యకలాపాలు చైతన్యం కలిగించాయి. ఈ సంస్థ 1936లో "నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్" అనే సంస్థని స్థాపించింది. భారత ప్రభుత్వం సలహా సంప్రదింపులు చేసే సంస్థగా ఈ ఇన్‌స్టిట్యూట్‌ని 1945లో గుర్తించడం జరిగింది. అనతికాలంలోనే ఈ భారతీయ సంస్థకు అంతర్జాతీయ విజ్ఞాన శాస్త్ర రంగంలో గుర్తింపు లభించింది. ఈ సంస్థ అధ్యక్షులుగా అయిన ప్రఖ్యాత శాస్త్రవేత్తలు సర్. సి. వి. రామన్, సర్ ఎస్. ఎస్. భాట్నగర్, సర్. కె.ఎస్.కృష్ణన్, డా. బీర్‌బల్‌సహానీ, ప్రొ. ఎస్. ఎన్.బోస్, డా. ఎం. ఎన్.సాహా, డా. హెచ్.జె. భాభా, వంటి కొందరు ప్రముఖులు అనేక అంతర్జాతీయ మహాసభలలో గౌరవాలు పొందారు. ఈ సంస్థ రజతోత్సవం 1938 కలకత్తాలోనూ, స్వర్ణోత్సవం 1963 ఢిల్లీలోనూ జరుపుకొంది.

"ఆంధ్రపత్రిక" విలేఖరి

ఇండియన్ సైన్సు కాంగ్రెసు కార్యకలాపాలు 18 సభ్యులు కలిగిన ఒక కార్యవర్గం, 54 సభ్యులు గల ఒక జనరల్ కవున్సిల్ పర్యవేక్షణతో నిర్వహించబడతాయి. ఈ సభ్యులంతా సుప్రసిద్ధ విజ్ఞాన శాస్త్రవేత్తలు అయి వుంటారు. ఇదికాక విజ్ఞాన శాస్త్రంలోని వివిధ విభాగాలకూ 13 సెక్షనులు (ఉప సంఘాలు) కూడా ఉన్నాయి. ఇప్పటి వరకూ ఈ సంస్థ అధ్యక్షులుగా వున్నవారిలో శ్రీయుతులు మోక్షగుండం విశ్వేశ్వరయ్య, సి. వి. రామన్, ఎం. ఎన్. సాహు, డి. ఎన్. వాడియా, జె. ఎన్. బోస్, ఎస్. ఎస్. భాట్‌నగర్, కె. ఎస్. కృష్ణన్, పి. సి. మహలనోబిస్, హెచ్. జె. భాభా వంటివారు వున్నారు. ఈ సంస్థ ప్రస్తుతం మేథమెటిక్సు, స్టేటిస్టిక్సు, ఫిజిక్సు, కెమిస్ట్రీ, జియాలజీ, జాగ్రఫీ, బోటనీ, జూఆలజీ, ఎన్‌టమాలజీ, ఆంత్రోపాలజీ, ఆర్కియాలజీ, మెడికల్, వెటిరినరీ, ఫిజియాలజీ, సైకాలజీ, ఎగ్రికల్చరల్‌సైన్సు, ఎడ్యుకేషనల్ సైన్సు మొదలగు విభాగాలు ఏర్పాటు చేసి వుంది.

ప్రతీఏటా జరిగే ఇండియను సైన్సు కాంగ్రెసు మహాసభలలో విజ్ఞాన శాస్త్ర రంగంలో విశిష్ట పరిశోధనలు సల్పిన యువవిజ్ఞాన శాస్త్రవేత్తలకి ఒక్కొక్కరికి రూ 5,000 చొప్పున నగదు బహుమతులూ కూడా అందజేస్తూ వుంటారు. ఈ విధంగా బహుమతి పొందే విజ్ఞాన శాస్త్రవేత్త వయసు 30 సంవత్సరాలో మించి ఉండ కూడదు. కలకత్తాలోని "కొఠారీ సైంటిఫిక్ అండ్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్" వారు ఈ నగదు బహుమానాన్ని నెలకొల్పారు. ఈ నగదు బహుమానంతోపాటు ఢిల్లీలోని "ఇండియన్ నేషనల్ సైన్సు అకాడమి" వారు బహూకరించే ఒక స్వర్ణ పతకం కూడా లభిస్తుంది. (క్రిందటి సంవత్సరం జరిగిన మహాసభలో ఈ విధంగా 20 మంది యువ విజ్ఞానశాస్త్రవేత్తలకు బహుమానాలు అందజేయబడ్డాయి. విశాఖపట్నంలో జరిగే 63వ మహాసభలో ఈ బహుమానానికి 12మంది యువవిజ్ఞానశాస్త్రవేత్తలు ఎన్నిక చేయబడ్డారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ బహుమతులు వీరికి అందజేస్తారు.

1914లో 100వ మంది ప్రతినిధులు హాజరయిన ఈ మహాసభలో నేడు సుమారు 3000 మంది ప్రతినిధులు హాజరయే స్థాయికి చేరుకుంది. ఏటా సుమారు 100 మంది వరకూ విదేశ ప్రతినిధులు కూడా ఈ విజ్ఞాన శాస్త్రవేత్తల మహాసభలో హాజరు అవుతూ వుంటారు. విశాఖపట్నం రానున్న ఈ అతిథులకు విశ్వస్థాయిలో అతిథి సత్కారాలు అంద జేయుటానికి విశాఖపట్నంలో భారీఎత్తున ఏర్పాటు జరుగుతున్నాయి.

అయోధ్యా కాండ

యామిజాల పద్మనాభస్వామి

1 వ సర్గ

కల్యాణాభిజనస్సాధుః
అదీనస్సత్యవాగృజుః
వృద్ధైరభివినీతశ్చ
ద్విజైర్ధర్మార్థదర్శిభిః 21

రాముడు సద్వంశాలకు ఉన్నతుడు. సౌజన్యానికి మారు పేరు. దైన్యమను [illegible] లేనివాడు. సత్యభాషణుడు. కౌటిల్యం తెలియనివాడు (ఋజువర్తనుడు) ధర్మార్థ మార్గదర్శకులైన వృద్ధ బ్రాహ్మణుల శిక్షణలో ధర్మార్థ విజ్ఞానం తెలిసిన విద్వాంసుడు. (చెప్పడానికి అందరూ పెద్దలే. చెప్పినది చేసేవారు మాటి కొకరు, కోటి కొకరు. రామునికి ధర్మార్థ విషయాలు చెప్పిన పెద్దలు చెప్పడమే కాక చేసేవారు. అలాటి వారి శిక్షణలో పెరిగినవాడు గనుక రాముడు చెప్పిన వాటిని చేసి చూపుతున్నాడని భావం).

ధర్మకామార్థతత్త్వజ్ఞః
స్మృతిమాన్ ప్రతిభానవాన్
లౌకికే సమయాచారే
కృతకల్పో విశారదః 22

ఆయన సమయాచారాల్లో [illegible] ధర్మార్థకామాలు [illegible] తెలిసిన విషయం మరువడు. ప్రతిభాశాలి. లౌకిక విషయాలను సమయానుసారంగా చెయ్యడంలో శాస్త్రమూ, ఆచారమూ తెలిసి చేసే నిపుణ పండితుడు శ్రీరాముడు.

నిభృతస్సంవృతాకారో
గుప్తమంత్రస్సహాయవాన్
అమోఘక్రోధహర్షశ్చ
త్యాగసంయమకాలవిత్ 23

వినయశీలుడు, ఆకార చేష్టలలో బయటపడనివాడు. (తాను చెయ్యదలచే పనికి సంబంధించి ఏ విషయమైనా [illegible] ఇతరులకు పట్టు తెలియనివాడు.) తన ఆలోచనలను దానికి సంబంధించిన ఆలోచన రహస్యంగా ఉంచేవాడు. ప్రశస్తమైన ఆలోచనలు చెప్పే బుద్ధిమంతుల సహాయం కలవాడు. ఫలితాన్నిబట్టి రాముని కోపమూ సంతోషమూ వ్యక్తమవుతాయి. ([illegible] మనసులో [illegible] త్రొక్కడం, [illegible] పొంగిపోవడం రాముని లక్షణాలు కావు. సమయానికి తగిన కోపమూ, సంతోషమూ ప్రకటిస్తాడు.) ఎప్పుడు ఏది ఏ వ్యక్తికి ఇవ్వాలి? తీసుకోవాలి? అనే విజ్ఞానం కలవాడు. ఔచిత్యానౌచిత్యాలు తెలియక ఇవ్వడం గాని పుచ్చుకోవడం గాని రాముని స్వభావం కాదు.)

(సశేషం)

సంక్షిప్త వార్తలు

మాచెర్ల

మాచెర్లలో శ్రీశైలం నాగార్జునసాగర్ బస్సు కూడలి వద్ద నాలుగు వేల రూపాయల వ్యయంతో లోటరీ క్లబ్‌వారు నిర్మించిన బస్సు షెల్టరుకు రోటరీ గవర్నరు శ్రీ రమేష్‌చంద్రదలహోటీ ప్రారంభోత్సవం చేశారు.

పల్నాడు తాలూకా దుర్గి గ్రామంలో శిల్ప కళాకారులకు బీరువా బహూకరించారు. శ్రీ కె. ఎల్. ఎస్. భాస్కరరావు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ ఎస్. వి. ఆర్. మోహనరావు క్లబ్ నివేదిక సమర్పించారు. ఉత్తమ చిత్ర కళాకారుడు శ్రీ జి. మల్లయ్యను సన్మానించారు. శ్రీ ఎం. వి. శర్మ వందనసమర్పణ చేశారు.

అమలాపురం

అమలాపురం లోటరీ క్లబ్‌వారు శ్రీ ఎస్. ఎస్. ఎస్. సూర్యనారాయణ అధ్యక్షతన సమావేశమై శ్రీమతి వేదుల్లపల్లి సావిత్రిదేవి, శ్రీమతి అన్నాబత్తుల బుల్లి వెంకటరత్నంలను సన్మానించారు. శ్రీమతి కుడుపూడి వీరవెంకట సత్యవతి ముఖ్య అతిథిగా విచ్చేశారు.

శ్రీ రాకపల్లి లక్ష్మీకాంతం, శ్రీమతి కె. లక్ష్మీకాంతం, శ్రీమతి అమ్మాయమ్మ మాట్లాడారు.

మొగిలి

బంగారుపాలెం తాలూకా మొగిలి గ్రామములో గ్రామీణ [illegible] కేంద్రంను రాయలసీమ అభివృద్ధి బోర్డు అధ్యక్షులు శ్రీ కె. వి. [illegible] ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వై. మొగిలిశెట్టి ఆరువేల రూపాయల విలువగల భవనాన్ని ఇందు నిమిత్తం విరాళంగా ఇచ్చారు.

శ్రీ ఎస్. పి. వెంకటరామనాయుడు ఉత్సవ సభకు అధ్యక్షత వహించారు. శాసనసభ్యుడు శ్రీ ఎం. ఎం. రత్నం మాట్లాడారు.

వెంగమాంబాపురం

వెంకటగిరి తాలూకా వెంగమాంబాపురంలో ఈ క్రిందివారితో యువజన సంఘము కమిటీని ఏర్పాటుచేశారు.

అధ్యక్షులు శ్రీ దావా శ్రీహరినాయుడు, ఉపాధ్యక్షులు శ్రీ కె. శ్రీహరినాయుడు, కార్యదర్శి శ్రీ ఎస్. ఈశ్వరయ్యనాయుడు, సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటాచలనాయుడు, కోశాధికారి శ్రీ పి. ఎస్. రామమూర్తినాయుడు.

కాకినాడ

1976 77 సంవత్సరానికి కాకినాడ రోటరీక్లబ్ అధ్యక్షుడుగా డాక్టర్ పి. ఎస్. మూర్తి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడుగా డాక్టర్ సి. ఎస్. రత్నరాజు, కార్యదర్శిగా శ్రీ ఎస్. రామకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా శ్రీ బి. సుబ్బారావు, కోశాధికారిగా శ్రీ బి. రామకృష్ణారావు ఎన్నికయ్యారు.

బైస్కోపు...



"డబ్బు ల్లేవనేగా సినిమాకి వద్దంటున్నారు—నేను పది రూపాయలు అప్పు ఇస్తాను—వెళ్దాం పదండి !"

మా ఊరి సమస్య

దైవాలమడుగు బడి

(రు. 10లు బహుమతిపొందినలేఖ)

మా వూరి ఎలిమెంటరీ పాఠశాలం శిథిలావస్థలో ఉన్న సత్రంలో వుంది.

ఎస్. హరినాథరెడ్డి, దైవాలమడుగు, రాయలచెరువుపోస్టు, తాడిపత్రి తాలూకా, (అనంతపురం).

పోతుకట్ల సమస్య

మా వూరికి బస్సు సౌకర్యంలేదు. బస్సు కోసం అయిదుమైళ్ళు నడవాలి.

యర్రా చంద్రమౌళి, యర్రా సూర్యనారాయణగారి కుమారుడు. పోతుకట్ల, వయా పరుచూరు, [illegible] తాలూకా, (ప్రకాశంజిల్లా).

వాండ్రంగి కొరత

పశువుల ఆసుపత్రి ఉంది గాని [illegible] ఆసుపత్రి లేదు.

పి. దామోదరరావు, వాండ్రంగి, పొందూరు పోస్టు (శ్రీకాకుళం).

GENERATING SETS



1 KVA
TO
200 KVA

Phone:
23274 & 26878

CONTACT
MANOHAR BROTHERS 4 ERRABALU CHETTY STREET MADRAS-600001

రెడీస్టాకులలో ఎల్లప్పుడు లభించును.

కర్నాటక రాష్ట్రం లాటరీ

ఇక డ్రాకి రెండు రోజులు వున్నాయి!

మకర డ్రా
4-1-1976

రూ. 4,50,000 విలువగల 5646 ఆకర్షణీయమైన బహుమతులు

30-8

గొప్ప తగ్గింపు ధరలు

నాణ్యమైన అనేక రకముల సరిక్రొత్త వస్త్రములకు రు.1కి 10పై॥ చొప్పున 1 1 76నుండి15 1 76 వరకు నగదు అమ్మకం మీద మాత్రమే ధర తగ్గింపు యివ్వ గలము. చాలా రకములు కొనుబడి ధరలకే లభించును.

ఈ సదవకాశమును ఎల్లరును వినియోగించుకొన ప్రార్థితులు

విశ్వేయులు

లక్ష్మీ జనరల్ స్టోర్సు

బీసెంటు రోడ్డు, గవర్నరు పేట,
విజయవాడ - 2
ఫోన్స్:- 77052, 73467

వెన్నెల్లో ఆడుకుంటున్న కన్నెపిల్లను ఎన్నిసార్లయినా చూడాలనిపిస్తుంది.
'శారద' చిత్రమూ అంతే!
ఎప్పుడెప్పుడని మీరెదురు చూస్తున్న చిత్రం!
సంక్రాంతి విడుదల.
చూడండి!
13·1·76నుండి

అన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైసెస్
శారద
దర్శకత్వం: కె. విశ్వనాథ్ B.Sc.,
నిర్మాత: సి. రాఘవరావు
సంగీతం: చక్రవర్తి



6 వవారం
2-1-76 నుండి
విజయవాడ
కనకదుర్గ A/c.

శ్రీ గౌతమ్ పిక్చర్స్
ఈ కాలం దంపతులు
నిర్మాత యస్. రామబ్రహ్మం
దర్శకుడు డి. యోగానంద్

ఖమ్మంజిల్లా కృష్ణాసాగర్‌లో గిరిజన యువజనుల శిక్షణ శిబిర ప్రారంభోత్సవ దృశ్యం. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకి, గిరిజన సంక్షేమ మంత్రి శ్రీ గిరావమూర్తికి 'లవేర్' ఛైర్మన్ శ్రీ పి. కె. ఎస్. మాధవన్ స్వాగతమిస్తున్నారు.

తపాలశాఖ సిబ్బంది సమస్యల పరిశీలన

[illegible], జనవరి 1 : " ఏ శాఖలో నైనా యంత్రాంగం సక్రమంగా నడవటం ఆ సిబ్బంది యిచ్చిపుచ్చుకొనే పద్ధతితో పాటు సమస్యలు చర్చల ద్వారా పరిష్కరింపు కోవటం సంబంధించి ధ్యానం. అయితే స్థానిక విషయాలపై వారికి తెలియని సందర్భా లుంటే స్థానిక అధికారయం యూనియన్స్ నాయకులు చర్చించి ఉన్నతాధికారులకు తెలుపు కోవచ్చు. సమస్యలు నిబంధనల మేరకు నిలున్నంతవరకు పరిష్కారానికి సహకారం ఇవ్వగలనని" తూర్పు కృష్ణా తపాలా శాఖ సూపరింటెండెంట్ శ్రీ పి. వెంకటాచారి చెప్పారు.

తూర్పు కృష్ణా డివిజను తపాలా శాఖ పోస్టుమెన్ అండ్ నాలుగవ తరగతి ఉద్యో గులయూనియన్ వార్షికోత్సవం ప్రధాన తపాలా కార్యాలయంలో సంఘాధ్యక్షులు శ్రీ కె. ముత్యాలు అధ్యక్షతను జరిగింది.

సభాధ్యక్షులు శ్రీ కె. ముత్యాలు (రాష్ట్ర నాయకులు) ప్రసంగిస్తూ, డబారా తగ్గింపు పేరుతో తపాలా బట్వాడాలో పోస్టుమెన్ల తగ్గింపు న్యాయం కాదని, అన్నారు. సర్వీ సులో శ్రమ గుర్తించి పోస్టుమెన్ల సంఖ్య పెంచాలని (తగ్గించినవి) స్థానిక అధికారి సాను భూతితో యిది పరిశీలించాలని కోరారు.

శ్రీ బి. ఎస్. త్రివేది, క్లాసు 3 యూని యన్ కార్యదర్శి శ్రీ పి. రామారావు కూడా ప్రసంగించారు.

శ్రీ హెచ్. జె. [illegible] (కార్యదర్శి) వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

తెనాలిలో కోటి ఒత్తుల వ్రతం

తెనాలి, జనవరి 1 : తెనాలి మారీసు పేటలో శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి వారి ఆలయంలో శ్రీ [illegible] స్వాములవారి ఆధ్వర్యంలో కోటి బిల్వార్చన, కోటి [illegible] [illegible] అమ్మవారికి జరుగుతున్నాయి.

ప్రతి నిత్యమూ పేదలకు అన్నదానం చేస్తు న్నారు. ఇతర ప్రాంతాలనుండి వచ్చే భక్తు లకు భోజనవసతులు ఏర్పాటు చేశారు.

కడప చిత్తూరుజిల్లాల్లోకూడా థియేటర్లు మూసివేసే స్థితి

కర్నూలు, జనవరి 1 : సినిమా థియేటర్లపై ప్రభుత్వం విధించిన పన్నులు అక్రమమని, ప్రభుత్వం జోక్యం కలిగించు కుని ఈ సెనార్జీల విషయం పునరాలోచించే వరకు సమ్మె కొనసాగుతుందని, అనంత పురం, కర్నూలుజిల్లాలకు మద్దతుగా కడప, చిత్తూరు జిల్లాలలో సినిమా థియేటర్లు కూడా మూతపడే ప్రమాదం ఉన్నదని కర్నూలు జిల్లా ఎగ్జిబిటర్ల సంఘం అధ్య క్షుడు శ్రీ కె. నాగిరెడ్డి పత్రికా విలేఖ రులకు తెలియజేశారు.

సంఘంలో సభ్యులు, రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ కృష్ణస్వామిని, జిల్లా కలెక్టరు శ్రీ కోసలరామ్‌ను కలుసుకుని సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చినట్లుగా కూడా ఆయన వెల్లడించారు.

కర్నూలు, అనంతపురం జిల్లాలలో సినిమా థియేటర్ల మూసివేత అసమంజసంగా ఉందని జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ టి. కె. సోలిమాన్ పత్రికా విలేఖరులతో మాట్లా డుతూ అన్నారు.

రెవిన్యూ అధికారులు, మండలి సభ్యుడు శ్రీ కృష్ణస్వామి, జిల్లా కలెక్టరు శ్రీ కె. కోసలరాం, వాణిజ్య పన్నుల డిప్యూటీ కమిష నరు శ్రీ మోహన్‌ఖన్నా ఎగ్జిబిటర్ల సంఘం ప్రతినిధివర్గంతో చర్చలు జరిపారు.

కర్నూలులో సినిమా ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లకు సంబంధించిన లెక్కల్ని మామూలుగా చూడటం జరిగింది. కర్నూలు, అనంతపురం జిల్లాలలో ఉన్న 154 థియేటర్లకు 18 థియేటర్లు మాత్రం లాభం వచ్చినట్లు చూపించాయి. తక్కిన 136 థియేటర్లు రు. 19,17,000 చిత్రాలకు సంబంధించిన అద్దె క్రింద చెల్లించినట్లు చూపించాయి. దినసరి లెక్క లలో రు. 8,22,000 ఖర్చుపెట్టినట్లు ఉంది. ఈ మొత్తం ఖర్చు దాదాపు రు. 27 లక్షలలో రూ. 9,71,000 మాత్రమే వసూళ్లు వచ్చినట్లు చూపించారు. 117 థియేటర్లు అని చిత్రాలకు అద్దె క్రింద చెల్లించిన దానికంటే తక్కువ ఆదాయం కనబరిచాయి. అద్దె క్రింద రు. 13,930 చెల్లించినట్లు ఉంటే ఆదాయం రు. 6,18,000 మాత్రమే ఉన్నట్లుగా లెక్కలలో ఉంది.

ఈ లెక్కల వరస చూస్తే దాదాపు 200 నుంచి 300 శాతం వరకు పన్నులు ఎగవేసినట్లుగా తేలింది.

కర్నూలులో ఒక ఎగ్జిబిటరు ఆదాయం రు. 980 చూపించి, రు. 17,840 అద్దె చెల్లించినట్లు లెక్కలలో చూపిం చారు. దినసరి ఖర్చు రు. 9,200 చూపిస్తూ మొత్తము రు. 27000 వేలుగా లెక్కలు వేశారు. ఈ లెక్కల వల్ల చాల వరకు అసలు ఖర్చులే రానట్లుగా తెలుస్తున్నది.

ఈ రకంగా థియేటర్లు గత ఆరు మాసాలుగా నష్టంలో నడిపిస్తూ ఉం డడం ఆశ్చర్యంగా కనిపించింది. అనంతపు రంలో ఒక థియేటరుకు పర్మిటు రద్దు చెయ్యడం జరిగింది. కాని, కర్నూలులో ఇంతవరకు అటువంటి పనులేవీ చెయ్య లేదు. థియేటర్ల మూసివేత చర్య ఎంత సూత్రమూ సబబుగా లేదని అధికారులు అభిప్రాయపడుతున్నట్లు పత్రికా విలేఖ రులకు తెలియజేశారు.

7 రోజులుగా సినిమా థియేటర్ల మూసివేత : ప్రజల అసంతృప్తి

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, జనవరి 1 : వాణిజ్య పన్నులశాఖ సిబ్బంది పెట్టే ఇబ్బందులను భరించ లేక, ఎగ్జిబిటర్లకు విధించిన అధిక సెనార్జీ లను సహించలేని అనంతపురం జిల్లాలోని 33 పెర్మనెంటు సినిమా థియేటర్లు, 43 టూరింగు సినిమాలు నిరవధికంగా మూసి వేశారు.

వినోదపు పన్ను అసలు సంవత్సరంగా వాణిజ్యపన్నులశాఖ ఒక ఎగ్జిబిటరుకు రు. 2 వేలనుంచి రు. 5వేల వరకు సెనార్జీలు విధించినట్లు తెలుస్తున్నది.

మూడురోజులలోగా ఈ సొమ్ము చెల్లించా లని, లేకపోతే థియేటర్ల పర్మిట్లు రద్దు చెయ్యవలసి వస్తుందని వాణిజ్యపన్నులశాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు.

గుంతకల్లులో అధికారులు పోలీసుల సహాయంతో సినిమా థియేటర్లపై దాడి జరిపి యజమాని సెనార్జీలను చెల్లించక పోతే ఆట ఆపివెయ్యవలసి వస్తుందని బెది రించినట్లు కూడా తెలుస్తున్నది.

ఈ ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని జిల్లాలో మొత్తం థియేటర్లు మూసివేశారు.

ఆదోని

25 న తేదీనుంచి ఆదోనిలోని అన్ని సినిమా థియేటర్లు మూసివేయటంతో, ప్రజలు చాలా అసంతృప్తికి లోనవుతున్నట్లు ఆదోని విలేఖరి [illegible]

రాయదుర్గం

రాయదుర్గంలోని [illegible] థియేటర్లు [illegible] [illegible] [illegible] [illegible]

కనీస నిర్ణీత విద్యుత్ ఛార్జీల వసూళ్ళపై హైకోర్టు స్టే

రాజనాల, జనవరి 1 : రామచంద్ర పురం తాలూకా [illegible], వి. సవరం, [illegible], కొండుదుర్గ గ్రామాలకు చెందిన [illegible] 56 మంది దాఖలు చేసిన [illegible] [illegible] ఆంధ్రప్రదేశ్ స్టేట్ విద్యుత్ బోర్డు వారు నెలవారీ నిర్ణీత కనీస విద్యుత్ ఛార్జీలు వసూలు చేయరాదని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు స్టే యిచ్చింది.

వినియోగించుకున్న కరెంటుతో సంబం ధం లేకుండా ఒక హార్సుపవర్‌కు నెలకు రోగుల 60 రూపాయలు వసూలు చేసేవారు. ప్రస్తుతం వినియోగించుకున్న విద్యుత్ ఛార్జీలు కాక అదనంగా ఒక హార్సుపవర్‌కు నెలకు మూడు రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈ కనీస నిర్ణీత విద్యుత్ ఛార్జీ వసూలును సవాలు చేస్తూ [illegible] [illegible] దాఖలు చేశారు. (స్వ.వి)

కొత్తగూడెం థర్మల్ యంత్రాలు : గవర్నరు వ్యాఖ్య

హైదరాబాద్, జనవరి 1 : [illegible]

[illegible]

సేవాకార్యక్రమాలలో లైన్సు క్లబ్బుల పాత్ర : తణుకు సభలో వివరణ

తణుకు, జనవరి 1: శ్రీ [illegible] [illegible] ప్రభుత్వ కళాశాలలో లైన్సు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], పశ్చిమగోదావరి జిల్లాలోని లైన్సు [illegible] [illegible] ఈ సభలో పాల్గొన్నారు. [illegible] [illegible] వివిధ క్లబ్బుల అధ్యక్షులు [illegible] వేదికపై [illegible], [illegible] [illegible] వేదికపైన [illegible] [illegible]. శ్రీ అబ్బరాజు సుబ్బారావు ప్రార్థన చేశారు. మహాసభల సన్నాహక అధ్యక్షులు శ్రీ [illegible] వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు.

శ్రీ [illegible] అధ్యక్షులు శ్రీ కొత్త [illegible] పరిచయం చేశారు. అధ్యక్షులు తమ ప్రసంగంలో, లైన్సుక్లబ్బులు చేస్తున్న సేవాకార్యక్రమములను వివరించి సమాజములోని ఎల్లవర్గాలకు సేవ చేస్తూ వుంటాయన్నారు.

ముఖ్య అతిథి శ్రీ సి. ఎస్. శాస్త్రిని శ్రీ డి. కె. శ్రీనివాస శాస్త్రి పరిచయం చేశారు. ముఖ్య అతిథి తమ ప్రసంగంలో "సమాజం [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సమాజం రావాలని అన్నారు. సేవా కార్య క్రమాలలో లైన్సుక్లబ్బు, రోటరీక్లబ్బులవంటి వని ప్రజాసేవ చెయ్యటం తమకెంతో ఆనం దంగా వున్నదని అన్నారు.

